# జిల్లాల్లో 9 మండలాల్లో భారీ వర్షం

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** జిల్లాలో గురువారం 9మండలాల్లో భారీ వర్షం కురిసింది. మూడు మండలాల్లో మోస్తరు, ఐదు మండలాల్లో చిరుజల్లులు కురిశాయి. వాటిలో అత్యధికంగా దేవనకొండ మండలంలో 62.2ఎంఎం నమోదు కాగా, చిప్పగిరి 42.8ఎంఎం, గోనెగండ్ల 42.6ఎంఎం, తుగ్గలి 42.4ఎంఎం, క్రిష్ణగిరి 29.2ఎంఎం, కర్నూలు అర్బన్ 23.4ఎంఎం, మద్దికెర 23.2ఎంఎం, పత్తికొండ 22.6 ఎంఎం, వెల్దుర్తి 20.2ఎంఎంకాగా నమోదైంది. కల్లూరు 15.8ఎంఎం, కర్నూలు రూరల్ 15.4ఎంఎం, సి.బెళగల్ 10.2 ఎంఎం వర్షపాతం

మిగతా 2లో



వర్షం పడుతున్న (ఫైల్‌ఫోటో)

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
ఆదివారం | 26 మే 2024
పేజీలు 8

- రైతులకు తీరని భారం
- వ్యాపారులకు లాభం చేకూరుస్తున్న వైనం
- ఏపీ సీడ్స్ సంస్థ అధికారుల తీరు

## విత్తన సేకరణలో
# భారీ అక్రమాలు





విత్తన శుద్ధి కేంద్రంలో తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు (ఫైల్‌ఫోటో)

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** ప్రతి ఏటా ఖరీఫ్ సీజన్‌లో రైతులకు రాయితీపై ప్రభుత్వం ఇస్తున్న విత్తన సేకరణలో భారీ అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. ఏపీ సీడ్స్ ద్వారా ప్రభుత్వం వేరుసెనగ విత్తనాలను అందించేందుకు భారీగా నిధులను వెచ్చిస్తోంది. ఏపీ సీడ్స్ సంస్థ అధికారులు మార్కెట్‌యార్డుకు వచ్చిన రైతుల నుంచి విత్తనాలను సేకరించాల్సి ఉంది. వాటితోపాటు సీడ్స్ ఆర్గనైజేషన్స్ ద్వారా సేకరించి ఆ వేరుసెనగ విత్తనాలను ప్రాసెసింగ్ చేసి మండలాల్లో రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు పంపిణీ చేస్తుంది. అందులో భాగంగా ఈ ఏడాది గద్వాల జిల్లాలోని మహంకాళేశ్వర అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్ అనే విత్తన సంస్థతో ఒప్పందం చేసుకుంది.వాటిని జిల్లాలోని శ్రీచక్ర సీడ్స్, శ్రీ కృష్ణ సీడ్స్, శ్రీ శివసాయి సీడ్స్ ప్రాసెసింగ్ యూనిట్లలో విత్తనశుద్ధి ప్రక్రియ పూర్తి చేసి ఆ తర్వాత మండలాల్లోని రైతు భరోసా కేంద్రాలకు పంపించడం జరుగుతోంది. అయితే మార్కెట్‌యార్డులో ప్రస్తుతం వేరుసెనగ క్వింటం రూ.7వేలు మాత్రమే అధిక ధర ఉంది. ఏపీ సీడ్స్ అధికారులు మాత్రం క్వింటం రూ. 9500లకు ఇస్తున్నారు. వీటిలో రూ.3,800లు పోగా 40శాతం కింద అంటే రైతు రూ.5,700లు చెల్లించి విత్తనాలను తీసుకుంటారు.

మిగతా 2లో

## వసతులు కరువు ..
# అద్దెల దరువు

- శ్రీ రాఘవేంద్ర స్వామి భక్తులను దోచుకుంటున్న ప్రైవేట్ లాడ్జిలు
- దళారి వ్యవస్థతో భక్తులకు నిలువు దోపిడి
- రోజు అద్దె మూడు నుండి ఆరు వేలు రూపాయలు
- నిబంధనలు తూచ్ .. కాసులతో గప్ చిప్
- వసతుల కల్పన పేరుతో అక్రమ భవంతులు
- అనుమతులు లేని భగవంతుల్లో అన్నీ అవస్థలే

2లో



బస్టాండ్ సమీపంలో ఉన్న వసతి గృహాల దృశ్యం

# మెదట శ్రీశైలం-చివర పాణ్యం ఫలితం

- ప్రతి రౌండ్‌కు 14 టేబుల్స్‌తో ఓట్ల లెక్కింపు
- మెదట పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు
- 813 మంది కౌంటింగ్ సిబ్బంది నియామకం
- జూన్ ఒకటి నుంచి 144 సెక్షన్
- బాణసంచా విక్రయాల పై నిషేధం

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** నంద్యాల జిల్లాలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. కౌంటింగ్‌కు ఎన్నికల అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. జూన్ 4న ఓట్ల లెక్కింపు జరుగనుంది. నంద్యాల జిల్లాలోని నంద్యాల, ఆళ్ళగడ్డ, బనగానపల్లె, శ్రీశైలం, నందికొట్కూరు, డోన్ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు ఆర్‌జిఎం విద్యా సంస్థల్లో నిర్వహించనున్నారు. జూన్ 1 నుంచి 10 వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని జిల్లా కలెక్టర్ ప్రకటించారు. బాణ సంచా వినియోగం, విక్రయాలపై నిషేదాన్ని ప్రకటించారు. నంద్యాల జిల్లా ఓట్ల లెక్కింపులో ప్రతి రౌండ్‌కు 14 టేబుళ్ళను ఏర్పాటు చేస్తున్నారు. ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు జరుగనుంది. ముందుగా సర్వీస్ ఓట్లతో కలిపి పోస్టల్ బ్యాలెట్ లెక్కింపును జరుపనున్నారు. మొదటి అరగంటలో ఈ ప్రక్రియను పూర్తి చేయనున్నారు.

మిగతా 2లో




నంద్యాల జిల్లా మ్యాప్

## శ్రీశైల మల్లన్న సేవలో మధ్యప్రదేశ్ సీఎం



2లో

## పార్టీల గెలుపు పై లక్షల్లో బెట్టింగ్

వార్త 8లో

## నిరుపేద కుటుంబానికి వైద్యం కరువు

వార్త 8లో

కౌంటింగ్ ప్రక్రియ

## సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలి

వార్త 8లో

సూర్య

ఆదివారం | 26 మే 2024

# వసతులు కరువు..అద్దెల దరువు

**ఎమ్మిగనూరు ప్రతినిధి, మేజర్ న్యూస్ :** కర్నూలు జిల్లాలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ మంత్రాలయ రాఘవేంద్ర స్వామి మఠం..మంత్రాలయానికి వారంలో చివరి రెండు రోజులు భక్తులు తండోపతం డాలుగా వస్తుంటారు.. ఇదే అతనుగా భావించి ప్రైవేట్ లాడ్జిలు పేరుతో భక్తులను నిలువైన దోచుకుం టున్నాయి.. రోజువారి అద్దె బోనం రూ.500,600 ఉంటే శనివారం, ఆదివా రం ఈ రెండు రోజులు రూ. మూడు వేల నుండి 600 0 వరకు పెంచి నిలువునా దోచుకుంటున్నారు. దళారీ వ్యవస్థతో మరింత దారుణంగా తయారైంది. మంత్రాల యంలో వసతుల కల్పన చుసిన వారు, వామ్మో మంత్రా లయం వెళ్లాలంటేనే సాధారణంగా భయపడుతున్నా రు.. వేలకు వేల రూపాయలు విడిది కోసం చెల్లించిన కూడా స్వామివారిని దర్శించుకునేందుకువచ్చిన భక్తులు ఉండబోతే భవంతుల్లో కనీస వసతులు కూడా ఉండక నాన్న ఇబ్బందులు పడుతున్నారు భక్తులు.. మంత్రాల యం చేరుకునే భక్తులకు వసతులు ఇస్తున్న శ్రీ మఠం వసతి సముదాయాలు 300 రూపాయల నుండి 600 రూపాయల వరకు రూములు కేటాయిస్తుంటే ప్రైవేట్ లాడ్జిలు మాత్రం వేలకు వేల రూపాయలు అప్పనంగా దోచేస్తున్నారు.. ఇక్కడ నిబంధనలకు మంగళం పాడి ఇంత దోపిడీ చేస్తున్న ఎవరు పట్టించుకున్న పాపాన పోవట్లేదు.. గత రెండు నెలల నుండి శ్రీ రాఘవేంద్ర స్వామి సన్నిధికి పోటెత్తిన భక్తుల నుండి ఒక మంత్రా లయం ప్రైవేట్ లాడ్జిలే తమ ఆదాయాన్ని మూడు పూలు ఆరు కాయలుగా మలుచుకున్నాయి.. కన్నడ, తమిళము,మరాఠీ ఏ ఇతర భాషలో మాట్లాడితే చాలు ప్రైవేటు లాడ్జిలకు పంట పండినట్టే.. తెలంగాణ యాస కూడా వారికి అచ్చి వచ్చింది.. ఇక వారు చెప్పినదే చెల్లించితీరాల్సిందే..లేదంటే వారికి వసతులు ఉండవు.. అలా కుదరదు అనుకుంటే.. వారు ప్రోత్సహిస్తున్న దళారీ వ్యవస్థతో 22 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎమ్మిగనూరు ప్రైవేట్ లాడ్జిల వైపుకు మంత్రాలయ రాఘవేంద్ర స్వామి భక్తులను చేరవేసి అక్కడి నుండి కమిషన్లు దండుకుంటున్నారు.. దీంతో రాఘవేంద్ర స్వామిభక్తులకు మరో రెండు వేల రూపాయలు జేబులు గుల్ల అవుతున్నాయి.. ఇలా నిలువు దోపిడీ చేస్తున్న ప్రైవేట్ లాడ్జల పై ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం తో దోచుకున్నోడికి దోచుకున్నంత చందంగా మంత్రాల యం పరిస్థితులు దాపరించాయి ఇలా ఉండగా ప్రైవేటు వ్యక్తులు నిర్మిస్తున్న భవంతులకు కూడా అనుమతులు లేకుండా అడ్డుగోలుగా నిర్మిస్తున్నారు.. ఒక భవంతి నిర్మాణం చేపట్టాలంటే మేజర్ గ్రామపంచాయతీ అయి నప్పటికీ జిల్లా పంచాయతీ అధికారులు అనుమతులు తప్పకుండా ఇవ్వాలి.. అలా ఏ భవంతి నిర్మాణానికి జిల్లా ఉన్నతాధికారులు అనుమతులు ఇచ్చిన దాఖలాలు కనిపించడం లేదని మంత్రాలయంలోని మేధావు లు చర్చించుకుంటున్నారు.. ఈ బలవంతుల నిర్మాణంలో ఏ ఇంజనీరింగ్ వ్యవస్థ గాని పనిచేయకపో గా మూడు నాలుగు అంతస్తుల నిర్మాణంలో మట్టి నమూనా పరీక్ష లు కూడా జరపడం లేదన్నది ప్రధాన వాధన ఇలాంటి భవంతులు కట్టడాలు ఎన్నేళ్లు నిలుస్తుంది అన్న అనుమానాలకు తావిస్తుంది.. ఇంత జరుగుతున్నా గ్రామపంచాయతీ అధికారులు.. ప్రజా ప్రతినిధులు నిమ్మకి నీరెత్త నట్టు వ్యవహారిస్తున్నారని ఆరోపణలు వున్నాయి. ఇందులో వారి వాటాలు ఏంటో అన్న చర్చ కూడా లేకపోలేదు.. ఇలా అక్రమంగా కట్టిన భగవంతు లు ద్వారా ప్రైవేట్ లాడ్జిలు దోపిడీ చేస్తున్నప్పటికీ నిర్మాణాలు చేపట్టే సమయంలో కనీసం ఆలోచనలు లేకుండా అనాలోచితరహితంగా భక్తుల వాహనాలు రోడ్లపైనే ఉండే విధానాన్ని మంత్రాలయంలోనే చూస్తు న్నామన్నది నగ్న సత్యం.. అన్ని అనుమతులు తీసుకుని భవంతులను నిర్మిస్తే కచ్చితంగా అధికారులను సూచన మేరకు వాహనాల నిలుపుదల కేటాయింపు అందిస్తూ నిర్మాణాలు జరిగి ఉండేది ఇలా జరిగి ఉంటే ప్రతిరోజు రోడ్ల వెంట భక్తుల వాహనాలు నిలిచి ఉండేవి కాదు.. ట్రాఫిక్ సమస్య వుండేది కాదు అని భక్తులు వాపోతున్నారు..

**లీజు.. అంత గలీజు దందా :** మంత్రాలయంలో అక్రమంగా భవంతుల ను నిర్మించుకున్న వారు వసతి భవనాల కోసం లక్షల రూపాయలు దోచుకుని లీజుకు ఇచ్చుకుం టారు.. లక్షల్లో పెట్టుబడి పెట్టిన గుత్తేదారులు వారి సంపాదన కోసం అంతా గలీజ్ దందాను నడుపుతు న్నారు. అనే సమాచారం ఉంది పవిత్ర పుణ్యక్షేత్రంలో అపవిత్రం అంటే ఏమిటో చేసి చూపిస్తున్నారు అన్న ఆరోపణలు బలంగా ఉన్నాయి.ఇదంతా తెలిసి అధికా రులు నోరు మెదపడం లేదని మంత్రాలయ వాసులు వాపో తున్నారు.. మంత్రాలయం మఠం పరిసర ప్రాంతాల్లో ధూమపానం, మద్యపానం, మాంసాహారం లాంటివి నిషేధించినప్పటికీ వసతి భవనాల్లో జరుగుతున్న అపవిత్రతకు అడ్డుకట్ట వేయడం లేదన్నది ఇక్కడ వినిపిస్తున్న ప్రధాన ఆరోపణ.. లీజు తీసుకున్న గుత్తేదారులు ఇలాంటి దందాలకు పాల్పడితేనే వారు భవంతుల నిర్మాణదారులకు సక్రమంగా లీజు చెల్లిం చగలరు లేకపోతే కనీసం వారి పెట్టుబడి కూడా రాద న్న ఆందోళన కలిగి ఉంటుంది.. ఇలాంటివి కొన్ని వసతి భవంతుల్లో జరుగుతున్న అపవిత్రతను అడ్డుకట్ట వేస్తారో లేదో వేచి చూద్దాం..

**శ్రీమఠం రూములోనూ చేతివాటం.. :** అధికార పక్షానిదే అందవేసిన చేయిగా మారిందని తెలుస్తుంది. ఇక్కడ కొందరికి శ్రీమఠం రూములని వాటాలుగా పంచి ఇచ్చా రన్న అనుమానాల రేకెత్తుతున్నాయి. తక్కువ అద్దెకు లభించే శ్రీ మఠం వసతి భవనాల్లో కూడా కొందరు స్వార్థపరులు చేరి చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు తెలుస్తుం ది.. ఇందులో కొందరు ప్రైవేటు వ్యక్తులు కూడా ఏకం గా జోక్యం చేసుకున్న ట్లు సమాచారం ముందుగానే డోనర్ల పేరిట రూములు దాచి ఉంచడంతో భక్తులు ప్రైవేట్ లాడ్జిల వైపు వెళ్లక తప్పడం లేదు.. ఇదే అదు నుగా జరుగుతున్న దోపిడిని అధికారుల అరికట్టాలని భక్తులు కోరుతున్నారు.

## మొదట శ్రీశైలం - చివర పాణ్యాం ఫలితం

(మొదటి పేజీ తరువాయి)

ఉదయం 8.30 గంటల నుంచి ఈవీఎంల లెక్కింపు జరగనుంది. నంద్యాల జిల్లాలో నంద్యాల నియోజకవర్గంలో 286 పోలింగ్ బూత్‌లు ఉండగా, 21 రౌండ్‌లలో ఓట్ల లెక్కింపు పూర్తి కానుంది. ఆళ్ళగడ్డలో 295 పోలింగ్ బూత్‌లు ఉండగా 21 రౌండ్‌లలో , శ్రీశైలంలో 226 పోలింగ్ బూత్‌లు ఉండగా 17 రౌండ్‌లలో, నందికొట్కూరులో 251 పోలింగ్ బూత్‌లు ఉండగా 18 రౌండ్‌లలో బనగానపల్లెలో 277 పోలిం గ్ బూత్‌లు ఉండగా 20 రౌండ్‌లలో, డోన్‌లో 291 పోలింగ్ బూత్‌లు ఉండగా 21 రౌండ్‌లలో ఓట్ల లెక్కింపు పూర్తి కానుంది. పాణ్యాం నియోజకవర్గ ఓట్ల లెక్కింపు కర్నూలులో జరుగనుంది. పాణ్యంలో 357 పోలింగ్ బూత్‌లు ఉండగా, 26 రౌండ్‌లలో ఓట్ల లెక్కింపు పూర్తి కానుంది. నంద్యాల జిల్లాలో శ్రీశైలం నియోజకవర్గం మొదటి ఫలితం వెలువడే అవకాశం ఉంది. డోన్, ఆళ్ళగడ్డ, నంద్యాల ఫలితాలు ఒకేసా రి వెలువడే అవకాశం కనిపిస్తుంది. అంతకన్నా ముందు నందికొ ట్కూరు ఆ తర్వాత బనగానపల్లె ఫలితాలు వెలువడనున్నాయి. పాణ్యం నియోజకవర్గం ఫలితం చివరగా వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఓట్ల లెక్కింపు కోసం 813 మంది సిబ్బందిని నియమించారు. ఇప్పటికే ఓట్ల లెక్కింపు 1వ ర్యాండమైజేషన్‌ను పూర్తి చేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ద్వారా కౌంటింగ్ ప్రక్రియను వినియో గించనున్నారు. మూడు రోజుల పాటు సిబ్బందికి శిక్షణా తరగతులను నిర్వహించనున్నారు. 144 సెక్షన్ అమలు సమయంలో నలుగురికి మించి గుమ్మికూడి ఉండరాదని కలెక్టర్ స్పష్టం చేస్తున్నారు. ర్యాలీలు, సభలు నిర్వహించరాదని ప్రకటించారు.

**పోస్టల్ బ్యాలెట్ల ఓట్లలో తికమక :** ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యో గులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పిస్తారు. గతంలో పోస్టల్ బ్యాలెట్ ను ఓటరుకు బ్యాలెట్ పేపరును అందజేసి ఓటు వినియోగించుకున్న తర్వాత ఆయా ఆర్ఓ కార్యాలయాల్లో బ్యాలెట్ బాక్స్‌ల్లో బ్యాలెట్ పేపరును వేస్తూ వచ్చారు. ఈసారి ఎన్నికల కమిషన్ పోస్టల్ బ్యాలెట్ల ఓటర్లకు పోలింగ్‌కు ముందే మూడు రోజులపాటు ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేసిన విషయం పాఠకులకు విధితమే. మూడు రోజుల్లో కొద్దిగా అవాంతరం ఏర్పడటంతో నాల్గవ రోజు ప్రత్యేక కౌంటర్‌ను కొనసాగించారు. నంద్యాల పార్లమెంట్‌లో సర్వీస్ ఓటర్లతో కలిపి ఎన్ని పోస్టల్ బ్యాలెట్లు ఉన్నాయన్నది స్పష్టత రాని పరిస్థితి కనిపిస్తుంది. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా నంద్యాల జిల్లాలో పాణ్యం నియోజకవర్గంలోని రెండు మండలాలు పాణ్యం, గడివేముల నంద్యాల జిల్లాలో ఉండగా, ఓర్వకల్లు, కల్లూరు మండలాలు కర్నూలు జిల్లాలో ఉన్నాయి. పోస్టల్ బ్యాలెట్ల ప్రత్యేక కౌంటర్ ద్వారా 16808 ఓట్లను వినియోగించుకున్నారని ఎన్నికల అధికారులు ప్రకటించారు. మూడు రోజుల్లో 16287 ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకొని 95.2 శాతం నమోదైనట్లు ప్రకటించారు. అసలు నియోజకవర్గాల వారిగా సర్వీస్ ఓట్లుతో కలపి పోస్టల్ బ్యాలెట్లు ఎన్ని ఉన్నాయన్నది ఎన్నికల అధికారులు ప్రకటించలేదు. కేవలం ఎంత మంది పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్నారని ప్రకటించారు. సర్వీస్ ఓటర్ల వినియోగంపై లెక్క తేలని పరిస్థితులు కనిపిస్తున్నాయి. సర్వీస్ ఓటర్లు కౌంటింగ్ ముందు రోజు వరకు ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. నంద్యాల జిల్లాలో సర్వీస్ ఓట్లతో కలిపి నంద్యాల నియోజకవర్గంలో 5265, ఆళ్ళగడ్డలో 3273, శ్రీశైలంలో 2659, నందికొట్కూరులో 2683, డోన్‌లో 2465, బనగానపల్లెలో 3083 ఓట్లు ఉన్నట్లు పోస్టల్ బ్యాలెట్ అధికారులు చెబుతున్నారు. పాణ్యం నియోజకవర్గంలో 4588 సర్వీస్, పోస్టల్ బ్యాలెట్లు ఉన్నాయి. పోస్టల్ బ్యాలెట్ వినియోగ ప్రక్రియలో మొదటి మూడు రోజుల్లో 95.2 శాతం వినియోగించుకున్నారని ప్రకటించిన ఎన్నికల అధికారులు నాల్గవ రోజు మరో 521 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆ తర్వాత ఓట్ల వినియోగ శాతాన్ని ప్రకటించలేదు. ఎన్నికల అధికారుల పోస్టల్ ఓటర్ల వినియోగ ప్రకటన అటుంచితే సర్వీస్ ఓటర్ల వినియోగంపై ఇంత వరకు ఎటువంటి ప్రకటన వెలువడలేదు. మొత్తం సర్వీస్, పోస్టల్ బ్యాలెట్ల ఓటర్లకు, వినియోగానికి మధ్య చాలా వ్యత్యాసం కనిపిస్తుంది.

## శ్రీశైల మల్లన్న సేవలో మధ్యప్రదేశ్ సీఎం

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైల భ్రమరాం బ మల్లికార్జున స్వామి అమ్మవార్లను మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ శనివారం దర్శించుకున్నారు. హైదరా బాద్ నుంచి సీఎం దంపతులు ప్రత్యే క హెలికాప్టర్ ద్వారా శ్రీశైలం ప్రాజె క్టు హెలీప్యాడ్ గ్రౌండ్‌కు చేరుకున్నా రు. అక్కడ నుండి ప్రత్యేక కాన్వాయ్ ద్వారా శ్రీశైలం చేరుకున్నారు.ఈ సందర్భంగా హెలీప్యాడ్ వద్ద బిజెపి నంద్యాల జిల్లా కోఆర్డినేటర్ అభిరుచి మధు,స్థానిక బిజెపి నాయకులు ఎం. వెంకటేశ్వర్లు, మల్లికార్జున,గెల్లి వెంక టేశ్వర్లు, నల్లబోతుల మల్లికార్జున తదితరులు పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు.దర్శనార్థమై ఆలయ రాజగోపురం వద్దకు చేరుకున్న ముఖ్యమంత్రి దంపతులకు ఏఈఓ హరిదాస్, అర్చక స్వాములు ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికా రు. ఈ సందర్భంగా స్వామివారి కి అభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన వంటి ప్రత్యేక పూజలను సీఎం దంపతులు నిర్వహించు కున్నారు. అనంతరం అమ్మవారి ఆలయ ప్రాం గ ణంలో వేద పండితు లు వేద ఆశీర్వచనలు వల్లించగా అధికారులు శేషావస్త్రం,లడ్డూ ప్రసా దాలు,జ్ఞాపికతో సత్కరించారు.



## జిల్లాల్లో 9మండలాల్లో భారీ వర్షం

(మొదటి పేజీ తరువాయి)

నమోదు కాగా ఆస్పరి 6.2ఎంఎం, ఎమ్మిగనూరు 3.2ఎంఎం, పెద్దకడుబూరు 1.2ఎంఎం, గూడూరు 1.2ఎంఎం నమోదై చిరుజల్లులు కురిశాయి.

## విత్తన సేకరణలో భారీ అక్రమాలు

(మొదటి పేజీ తరువాయి)



దీంతో వ్యాపారులకు క్వింటంపై రూ.2,500లు మిగులుతుంది. ఏపీ సీడ్స్ సంస్థ నేరుగా రైతుల నుంచి కొనుగోలు చేస్తే గిట్టుబా టు ధర అందించడమే కాకుండా ప్రభుత్వానికి క్వింటంకు రూ.2 వేల ద్వాకా మిగులుతుంది. ప్రభు త్వం తీసుకున్న నిర్ణయం వల్ల రైతులకు పెద్దగా ప్రయోజనం లేకపోయినా వ్యాపారులు, అధికా రుల జేబులు నిండుతున్నాయి. ఈ విధంగా ఏపీ సీడ్స్ అధికారుల వైఫల్యం వల్ల రైతులపై తీరని భారం పడుతోంది. వాస్తవానికి జిల్లాలో వేరుసెనగ పంటను దాదాపు 60వేల హెక్టార్లలో సాగు చేస్తారని, వాటికి సంబంధించి 35,188వేల క్వింటాళ్ల విత్తనాల ను వ్యవసాయ శాఖ అధికారులు రిక్వైర్‌మెంట్ చేశారు. వాటిలో కోత విధించి కేవలం 13వేల క్వింటాళ్ల విత్తనాలను పంపిణీ చేయడం జరుగుతోంది. ప్రభుత్వం మాత్రం ప్రతి ఏటా నాల్గవ వంతు విస్తీర్ణంకు మాత్రమే రాయితీ పద్ధతిన విత్తనాలు పంపిణీ చేస్తూ రైతులకు సరిపడ విత్తనాలను పంపిణీ చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటోంది.

**లాభం పొందుతున్న వ్యాపారులు: జగన్నాథం, ఏపీ రైతు సంఘం రాష్ట్ర నాయకులు :**



జగన్నాథం

రైతులకు నాణ్యమైన విత్తనాలను 40శాతం నుంచి 50శాతం రాయితీపై అందిస్తున్నామని ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం తప్ప రైతులకు ప్రయోజనం లేకపోగా తీరని భారం పడుతోంది. అంతేకాకుండా ఈ వ్యవహారంలో వ్యాపా రులు, రాజకీయ నాయకులే రైతుల ప్రయోజనం మాటున ఎక్కువ లాభం పొందుతున్నారు. ప్రభుత్వమే జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించింది. కరువు జిల్లాగా ప్రకటించిన ప్రభుత్వం రైతులకు రాయితీ పద్ధతిన 90శాతం విత్తనాలను పంపిణీ చేయాలని రైతుల సంఘాల నాయకులు విన్నవించుకుంటున్నా పట్టించుకోవడం లేదు. కార్పొరేట్ సంస్థలకు మాత్రమే రాయితీలను ఇచ్చి రైతులకు మొండిచేయి చూపుతోంది. ఈ విధంగా అధికారులు ప్రభుత్వాన్ని పక్కదారి పట్టించి రైతులకు తీరని అన్యాయం చేయడం ఎంతవరకు సమంజసం.

# వీక్లీ రౌండప్

## అంతర్జాతీయం

**ఏప్రిల్ 29- మే 5**

- 25 కిలోల బంగారాన్ని అక్రమంగా తరలిస్తూ ముంబై విమానాశ్రయ అధికారులకు దొరికిపోయిన అఫ్ఘనిస్థాన్ కాన్సుల్ జనరల్ జాకియా వార్దక్ తన పదవికి రాజీనామా చేశారు.
- కృత్రిమ మేధ(ఏఐ) ఆధారిత ఎఫ్-16 యుద్ధ విమానాన్ని అమెరికా తన ఎడ్వర్డ్స్ ఎయిర్‌ఫోర్స్ బేస్‌లో పరీక్షించింది. ఈ యుద్ధ విమానాన్ని మానవ పైలట్ కాకుండా ఏఐ ఆధారంతో నడిపారు.
- చంద్రుడి ఉపరితలం నుంచి శిలలు, మట్టి నమూనాలు సేకరించేందుకు చైనా ప్రయోగించిన చాంగే-6 మిషన్ విజయవంతమైంది.
- ఖలిస్తానీ ఉగ్రవాది నిజ్జార్ హత్య కేసుతో సంబంధం ఉందని ముగ్గురు భారతీయుల్ని కెనడా పోలీసులు అరెస్టు చేశారు. ఐతే ఖలిస్థానీ ఉగ్రవాది నిజ్జర్ హత్య కేసులో కెనడా పోలీసులు అరెస్టు చేసిన ముగ్గురు నిందితులకు పాకిస్థాన్ ఐఎస్ఐతో సంబంధాలు ఉన్నట్టు తెలుస్తున్నది.
- అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ భారత్, చైనా, జపాన్, రష్యాలను 'జెనోఫోబిక్' (విదేశీయుల పట్ల విద్వేషం, భయం) దేశాలని విమర్శించారు. భారత్ సహా ఆ దేశాలేవీ వలసదారులను ఆమోదించటం లేదని, దీంతో ఆ దేశాల ఆర్థిక అభివృద్ధిని 'జెనోఫోబియా' అడ్డుకుంటున్నదని అన్నారు. వలసదారులతోనే దేశం మరింత బలోపేతమవుతుంది' అని బైడెన్ చెప్పారు. 'అమెరికా వలసదారులకు ఆహ్వానం పలుకుతున్నది కాబట్టే, ఆర్థికంగా వృద్ధి సాధిస్తున్నది' అన్నారు.
- అమెరికాలోని పలు యూనివర్సిటీల్లో పాలస్తీనాకు అను కూలంగా జరుగుతున్న ఆందోళనలు హింసాత్మకంగా మారాయి.
- కొవిడ్-19 టీకా అభివృద్ధిలో పాలుపంచుకున్న టాప్ సైంటిస్ట్ యాంగ్ షావోమింగ్‌ను చైనా అవినీతి ఆరోపణలపై పార్లమెంటు నుంచి బహిష్కరించింది. చైనా నేషనల్ ఫార్మాస్యూటికల్ గ్రూప్ వ్యాక్సిన్ సబ్సిడరీ అయిన చైనా నేషనల్ బయోటెక్ గ్రూప్ (సీఎన్‌బీజీ)కి ఆయన ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. క్రమశిక్షణ, చట్ట ఉల్లంఘనకు సంబంధించి తీవ్రమైన అభియోగాల నేపథ్యంలో నేషల్ పీపుల్స్ కాంగ్రెస్ పార్టీ ఆయన సభ్యత్వాన్ని రద్దు చేసింది.
- 140 మిలియన్ల మైళ్ల దూరం నుంచి భూమికి లేజర్ సందేశం చేరింది. సైకీ 16 స్పేస్‌క్రాఫ్ట్ నుంచి ఆ సంకేతం అందినట్లు నాసా పేర్కొంది. ఆస్టరాయిడ్ లక్ష్యంగా గత ఏడాది అక్టోబర్ లో సైకీ 16 స్పేస్ క్రాఫ్ట్‌ను నాసా ప్రయోగించింది. మార్స్ , జూపిటర్ గ్రహాల మధ్య ఆ గ్రహశకలం ఉన్నట్లు శాస్త్రవేత్తలు చెబుతున్నారు. సైకీ స్పేస్‌క్రాఫ్ట్‌లో డీప్ స్పేస్ ఆప్టికల్ కమ్యూనికేషన్స్ సిస్టమ్ ద్వారా లేజర్ కమ్యూనికేషన్స్ చేపడుతారు. ప్రస్తుతం ఉన్న రేడియో తరంగాల కన్నా ఈ లేజర్ కమ్యూనికేషన్ వేగవంతంగా వెళ్తుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. సైకీ స్పేస్‌క్రాఫ్ట్‌లో ఉన్న లేజర్ కమ్యూనికేషన్స్ సుమారు 140 మిలియన్ల మైళ్ల దూరం నుంచి డేటాను ట్రాన్స్‌మిట్ చేసింది. భూమికి, సూర్యుడి మధ్య ఉన్న దూరానికి ఇది 1.5 రెట్లు ఎక్కువ.
- ఉక్రెయిన్‌లో హ్యారీపోటర్ కోటపై రష్యా క్షిపణి దాడి చేసింది. పోర్టు సిటీగా పేరొందిన ఒడెస్సాలోని ఈ కోట వాస్తవానికి ఒక విద్యా సంస్థ అయినప్పటికీ దానిని హ్యారీపోటర్ కోటగా వ్యవహరిస్తారు. స్కాటిష్ నిర్మాణ శైలిలో ఉన్న ఈ భవనం లక్ష్యంగా రష్యా జరిపిన ఈ దాడిలో ఐదుగురు మృతి చెందగా, 32 మంది గాయపడ్డారు
- భారత్ భూభాగాలతో నాలుగేళ్ల కిందట నేపాల్ కొత్త మ్యాప్‌ను రూపొందించడం వివాదాస్పదమయ్యింది. తాజాగా, తమ దేశ కరెన్సీ నోటుపై ఆ వివాదాస్పద మ్యాప్‌ను ముద్రించాలని నేపాల్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం చర్చనీయాంశంగా మారింది. రాజ్యాంగ సవరణ ద్వారా 2020 జూన్ 18న నేపాల్ తన రాజకీయ మ్యాప్‌లో లిపులేఖ్, లింపియాధుర, కాలాపాని ప్రాంతాలను చేర్చింది. భారత్‌లోని సిక్కిమ్, పశ్చి బెంగాల్, బిహార్, ఉత్తర్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలతో నేపాల్ 1,850 కి.మీ. సరిహద్దును పంచుకుంటోంది. ఇటీవల కాలంలో చైనాకు దగ్గరై భారత్‌తో కయ్యానికి కాలుదువ్వుతోంది.






- చైనాతో పలు ఒప్పందాలు చేసుకుని, చైనా మద్దతుతో భారత ద్వేషిగా మారిన మాల్దీవుల అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జు జిన్‌పింగ్‌కు పూర్తిగా సహకారం అందిస్తున్నారు. ఈ క్రమంలోనే తమ దేశ భూభాగంపై ఏ దేశ సైనికులు ఉండకూడదని పేర్కొంటూ భారత సైన్యాన్ని వెనక్కి పంపించిన మహ్మద్ ముయిజ్జు చైనా విషయంలో మాత్రం ఆ వైఖరిని అనుసరించడం లేదు. తాజాగా మాల్దీవులు సముద్ర జలాల్లోకి చైనా పరిశోధక నౌక ప్రవేశించడం తీవ్ర చర్చకు దారి తీస్తోంది. చైనాకు చెందిన రీసెర్చ్ షిప్ షియాంగ్ యాంగ్ హాంగ్-03.. తిలాఫుషీ ఇండస్ట్రియల్ హార్బర్‌లో లంగర్ వేసినట్లు స్థానిక మీడియా వెల్లడించింది.
- ఖతార్ దేశానికి చెందిన ప్రముఖ అంతర్జాతీయ మీడియా సంస్థ అల్ జజీరాపై ఇజ్రాయెల్ ప్రభుత్వం నిషేధం విధించింది.
- అమెరికాలో ఇన్సులిన్ డోసు పెంచి 17 మంది మరణానికి కారణమైన నర్సు హీథర్ ప్రెస్డీ(41)కి పెన్సిల్వేనియా కోర్టు 700 ఏళ్ల జైలు శిక్ష విధించింది.

## జాతీయం

**ఏప్రిల్ 29- మే 5**

- జమ్మూకశ్మీర్‌లోని పూంచ్ జిల్లాలో భారత వైమానిక దళం కాన్వాయ్‌పై ఉగ్రవాదులు దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో వాయుసేనకు చెందిన సైనికుల్లో ఒకరు ప్రాణాలు కోల్పోయారు. ఐదుగురు సైనికులు తీవ్రంగా గాయపడ్డారు.
- ఉల్లి ఎగుమతులపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. కనీస ఎగుమతి ధర టన్నుకు 550 డాలర్లుగా నిర్ణయించింది.
- ప్రపంచంలో అత్యంత పెద్ద క్రతువు లోక్‌సభ ఎన్నికల పరిశీలనకు 23 దేశాలకు చెందిన ఎన్నికల సంఘాల ప్రతినిధులు ఢిల్లీ చేరుకున్నారు. రష్యా, ఆస్ట్రేలియా, శ్రీలంక, బంగ్లాదేశ్ తదితర దేశాలకు చెందిన 75 మంది ప్రతినిధులు చిన్న చిన్న బృందాలుగా గోవా, మహారాష్ట్ర, గుజరాత్, కర్ణాటక, మధ్యప్రదేశ్, ఉత్తర్ ప్రదేశ్‌ల్లోని వివిధ నియోజకవర్గాలలో జరిగే ఎన్నికల ఏర్పాట్లు, పోలింగ్ సరళి, అమలవుతున్న సాంకేతికత తదితరమైనవి పరిశీలిస్తారు.
- భారత్‌లోని ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ అఫ్ఘనిస్థాన్ కాన్సుల్ జనరల్ జకియా వార్దక్ (Zakia Wardak). ముంబై విమానాశ్రయ తనిఖీల్లో ఆమె ధరించిన జాకెట్, లెగ్గిన్, మోకాలి క్యాప్‌లో ఏకంగా 25 బంగారు కడ్డీలు బయటపడ్డాయి. దీంతో అఫ్ఘాన్ దౌత్యవేత్తపై కస్టమ్స్ చట్టం, 1962 కింద బంగారం స్మగ్లింగ్ కేసు నమోదు చేశారు. కానీ, వార్దాక్‌కు దౌత్యపరమైన రక్షణ ఉండటంతో ఆమెను పోలీసులు అరెస్ట్ చేయకుండా వదిలేశారు.
- యూనిసెఫ్ (యునైటెడ్‌నేషన్స్ ఇంటర్నేషనల్ చిల్డ్రన్స్ ఎమర్జెన్సీ ఫండ్) ఇండియా నేషనల్ అంబాసిడర్‌గా బాలీవుడ్ నటి కరీనా కపూర్‌ను నియమించింది.
- శ్రీ శారద మఠం, రామకృష్ణ శారద మిషన్ అధ్యక్షురాలు ప్రవ్రాజిక ఆనందప్రాణ మాతాజీ(98) కోల్‌కతాలో కన్నుమూశారు.
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తొలిసారిగా అయోధ్య రామాలయాన్ని దర్శించుకున్నారు.



- ఛత్తీస్‌గఢ్ ఉద్యమకారుడు, అడవులు, గిరిజన హక్కుల కార్యకర్త అలోక్ శుక్లా ఈ ఏడాదికి గాను ప్రతిష్ఠాత్మక గోల్డ్‌మ్యాన్ ఎన్విరాన్‌మెంటల్ పురస్కారానికి ('గ్రీన్ నోబెల్') ఎంపికయ్యారు.
- దేశంలోనే తొలిసారిగా షెడ్యూల్డ్ కులానికి చెందిన స్వామీజీ 'జగద్గురు' బిరుదు పొందారు. దేశంలోని 13 అఖాడాల్లో ఒకటైన జునా అఖాడా.. మహా మండలేశ్వర్ మహేంద్రానందగిరికి ఈ బిరుదును ప్రదానం చేసింది. మహేంద్రానంద శిష్యుడు కైలాశానందగిరికి మహామండలేశ్వర్, రాంగిరికి శ్రీమహంత్ బిరుదు ప్రదానం చేసింది. వీరిద్దరూ ఎస్సీ సామాజిక వర్గానికి చెందినవారే.
- భార్యతో అసహజ శృంగారాన్ని అత్యాచారంగా పరిగణించలేమని, మారిటల్ రేప్ అనడానికి ఆస్కారం లేదని మధ్యప్రదేశ్ హైకోర్టు స్పష్టం చేసింది.
- త్వరలో ప్రారంభించనున్న వందే మెట్రో వంద నుంచి 250 కిలోమీటర్ల దూరంలో ఉన్న నగరాల మధ్య రాకపోకలు సాగించనున్నాయి. నగర ప్రయాణికులను దృష్టిలో ఉంచుకొని వీటిని రూపొందిస్తున్నారు. వందే మెట్రోలో నాలుగేసి బోగీలు ఒక యూనిట్‌గా ఒక రైలులో కనీసం 12 బోగీలుంటాయి. తిరుపతి నుంచి చెన్నై, ఆగ్రా-మధుర, లక్నో-కాన్పూర్ మార్గాలను ఎంపిక చేశారు.
- ఇండియన్ సూపర్ లీగ్(ఐఎస్ఎల్)లో ముంబై సిటీ ఎఫ్‌సీ టైటిల్ విజేతగా నిలిచింది.
- ఏషియన్ యూత్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో భారత బాక్సర్లు వేర్వేరు విభాగాల్లో ఫైనల్స్‌కు చేరి రికార్డు స్థాయిలో 43 పతకాలు ఖరారు చేశారు.
- కుక్కలకూ ఆధార్ కార్డ్స్ ఇస్తున్నారు. ఇప్పటికే దేశ రాజధాని ఢిల్లీలో.. 100 కుక్కలకు ఈ కార్డ్‌లను జారీ చేయడం జరిగింది.
- రివల్యూషనరీ గార్డ్స్ గత నెల 13న స్వాధీనం చేసుకున్న కార్గో షిప్‌లోని మొత్తం 25 మంది సిబ్బందిని విడుదల చేసినట్టు శుక్రవారం ఇరాన్ ప్రభుత్వం ప్రకటించింది.
- గతేడాది జనవరి-నవంబరు మధ్యకాలంలో భారత్‌లో దాదాపు 7 కోట్ల ఖాతాలను నిషేధించినట్టు వాట్సాప్ తన నెలవారీ నివేదికలో వెల్లడించింది.
- పంజాబ్‌కు చెందిన గ్యాంగ్‌స్టర్, నిషేధిత ఖలిస్థానీ వేర్పాటు సంస్థ బబ్బర్ ఖల్సా ఇంటర్నేషనల్‌కు చెందిన ఉగ్రవాది గోల్డీబ్రార్ బతికే ఉన్నట్లు అమెరికా పోలీసులు వెల్లడించారు.
- జనతాదళ్ సెక్యులర్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణపై లైంగిక వేధింపుల ఆరోపణలపై లుక్ అవుట్ నోటీసులు జారీ అయ్యాయి.
- లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా నిర్వహించిన మొదటి విడతలో 66.14 శాతం, రెండో విడతలో 66.71 శాతం పోలింగ్ నమోదైనట్లు ఈసీ పేర్కొంది. తొలి విడత పోలింగ్ ఏప్రిల్ 19న జరిగింది. 66.22% మంది పురుషులు, 66.07% మంది మహిళలు, 31.32% మంది థర్డ్ జెండర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## రాష్ట్రీయం

- పదకొండేండ్లకే గౌరవ డాక్టరేట్‌కు ఎంపికై కలశ నాయుడు అరుదైన గౌరవాన్ని దక్కించుకుంది. కలశ సామాజికసేవా కార్యక్రమాలను గుర్తించిన యూనైటెడ్ నేషన్స్ గ్లోబల్ పీస్ కౌన్సిల్ ఇటీవలే గౌరవ డాక్టరేట్‌ను ప్రకటించింది.
- తెలంగాణ రాష్ట్రంలో తుది ఓటర్ల జాబితా ప్రకారం 3,32,16,348 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో



పురుషులు 1,65,28,366, మహిళలు 1,67,01,192, థర్డ్ జెండర్ వారు 2,760 మంది ఉన్నారు. దివ్యాంగులు 5,27,486 ఓటర్లు ఉన్నారు. వీరి కోసం రాష్ట్రవ్యాప్తంగా 35,809 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎన్నికల కమిషన్ అధికారిక లెక్కల ప్రకారం తెలంగాణలో 30-39 సంవత్సరాల వయసున్న వారు అత్యధికంగా 91 లక్షల మంది ఓటర్లు ఉండగా, 18, 19 సంవత్సరాల వయసున్న కొత్త ఓటర్లు 9.20 లక్షల మంది ఉన్నారు.
- నిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ నగరి బీరప్పకు రాయల్ కాలేజ్ ఆఫ్ ఫిజీషియన్స్ అండ్ సర్జన్ ఆఫ్ గ్లాస్గో 'డిప్లొమా ఆఫ్ ఫెలోషిప్ ఎఫ్ఆర్‌సీఎస్'కు ఎంపిక చేసింది.
- గోదావరి నదిపై ములుగు జిల్లాలో నిర్మిస్తున్న తుపాకులగూడెం బరాజ్ (సమ్మక్క సాగర్) కింద ముంపునకు గురయ్యే భూములకు పరిహారం చెల్లించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశారు.
- ఏపీలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన తిరుపతి నుంచి చెన్నై నగరాల మధ్య వందే మెట్రో ట్రయల్ రన్ నిర్వహించనున్నారు. ఈ రైలులో 12 బోగీలుంటాయి
- ప్రపంచ వేద విజ్ఞాన కేంద్రంగా ఎస్వీ వేద విశ్వవిద్యాలయం రూపుదిద్దుకుంటుందని టీటీడీ ఈవో ఏవీ.ధర్మారెడ్డి వెల్లడించారు.
- ఏపీ డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డిని తక్షణమే బదిలీ చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డికి ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. ఆయనకు ఎలాంటి ఎన్నికల విధులు అప్పగించవద్దని స్పష్టం చేసింది. అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటికీ పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారని సీఎస్ జవహర్‌రెడ్డితో పాటు డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డిపై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేశ్‌కుమార్ మీనాతో పాటు కేంద్ర ఎన్నికల సంఘానికి కూడా ఫిర్యాదు చేశాయి.
- ఆంధ్రప్రదేశ్ నూతన డీజీపీగా హరీష్ గుప్తా బాధ్యతలు స్వీకరించారు.

### నీట్ కు 23 లక్షల మంది విద్యార్థులు హాజరు

- ఎంబీబీఎస్‌తదితర వైద్య విద్యా కోర్సుల ప్రవేశాల కోసం నిర్వహించిన జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష (నీట్) కు దేశవ్యాప్తంగా 23 లక్షల మంది పైచిలుకు విద్యార్థులు హాజరైనారు. ఈసారి ప్రశ్నపత్రం చాలా కఠినంగా ఉందని, ముఖ్యంగా ఫిజిక్స్‌లో కఠినమైన ప్రశ్నలు ఇచ్చినట్లు విద్యార్థులు చెబుతున్నారు. ఫలితాలు జూన్ 14న వెల్లడిస్తామని జాతీయ పరీక్ష సంస్థ ప్రకటించింది. ఈ నెలాఖరులోగా నీట్ 'కీ' విడుదలయ్యే అవకాశం ఉంది. దేశవ్యాప్తంగా 704 మెడికల్ కాలేజీల్లో 1,07,948 ఎంబీబీస్ సీట్లున్నాయి. ఒక్కో సీటుకు సగటున 21 మంది పోటీ పడుతున్నారు. కన్వీనర్ కోటాలో సీటు దక్కాలంటే కనీసం 440 మార్కులు రావాలి.



# విత్తన శుద్ధి కేంద్రాలను ఆకస్మిక తనిఖీ


తనిఖీ చేస్తున్న వ్యవసాయాధికారి

**నంద్యాల, మేజర్‌న్యూస్:** నంద్యాల మండలంలోని విత్తన శుద్ధి కేంద్రాలను మండల వ్యవసాయాధికారి ప్రసాదరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి ప్రసాదరావు మాట్లాడుతూ విత్తన శుద్ధి తనిఖీలలో భాగంగా ప్రాసెసింగ్ రిజిస్టర్, డిస్పాచ్ రిజిస్టర్ మరియు ఫౌండేషన్ రిజిస్టర్‌లను తనిఖీ చేశామన్నారు. అదే విధంగా ప్రాసెసింగ్ ప్లాంట్‌లో విత్తన ప్రాసెసింగ్ ఏ విధంగా జరుగుతుందో పరిశీలించామన్నారు. విత్తన శుద్ధి కేంద్రాలలో విత్తన నాణ్యత ప్రమాణాలను తెలుసుకోవడానికి జనార్ధన్ రెడ్డి సీడ్స్ నందు 10 వరి విత్తన నమూనాలను, ధనలక్ష్మి అగ్రిటెక్ నందు 5 విత్తన నమూనాలను, నాగ అగ్రిటెక్ నందు 5 వరి విత్తన నమూనాలను తీసి ప్రయోగశాలకు పంపించామన్నారు. తనిఖీలలో భాగంగా ప్రాసెసింగ్ చేసుకునేవారు ప్రభుత్వం నుండి అనుమతి పొందిన రకాలను మాత్రమే మార్కెటింగ్ చేసుకోవాలని, ప్రాసెసింగ్ ప్లాంట్ ఖచ్చితంగా పూరించాలని, బ్రీడర్ బిల్లులు, ఫౌండేషన్ రిజిస్టర్ రైతుల వివరాలు పూర్తిగా ఉండేటట్లు చూసుకోవాలన్నారు. డిస్పాచ్ రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని విత్తనాలను ప్రాసెసింగ్ చేసేటపుడు కల్తీలు లేకుండా నాణ్యత ప్రమాణాలను పాటించాలని ప్యాకింగ్ చేసేటపుడు ఒక రకం విత్తనాలలో మరోరకం విత్తనాలు కలువకుండా జాగ్రత్త పడాలన్నారు. విత్తన బ్యాగ్స్‌పై ఆ రకం ప్రమాణాలు అన్నీ ఉండేలా చూసుకోవాలన్నారు. విత్తన చట్టం 1956కు అనుగుణంగా వ్యాపారం చేసుకోవాలని లేనిచో కఠినచర్యలు తీసుకుంటామన్నారు.

## ముందస్తు వర్షాలు పడటంతో ఆనందం వ్యక్తం చేస్తున్న రైతులు..


రైతులకు సబ్సిడీతో విత్తనాలు అందిస్తున్న వ్యవసాయ అధికారులు

**హోలహర్వి, మేజర్ న్యూస్ :** హోలహర్వి మండలంలో ముందస్తు వర్షాలు కురవ డంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని చాలా మంది రైతులు వేరుశనగ పంట వేయడానికి ముం దుకు వస్తున్నారని హోలహ ర్వి మండల వ్యవసాయ అధి కారి శివశంకర్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం వారు సబ్సిడీతో రైతులకు వేరు శనగ విత్తనాలను పంపిణీ చేశారు. మండలంలో విరుపాపు రం, బిలేహాల్ రైతు భరోసా కేంద్రాలలో రైతులకు ఖరీఫ్ 2024 సంబంధించిన వేరుశన గ విత్తనాలు కె.6 రకం ఇవ్వడం జరిగిందని మండలానికి 205 క్వింటాళ్లు వేరుశనగ విత్తనాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. ముందస్తు వర్షాలు పడడంతో రైతులు చాలామం ది పత్తి పంట వేయకుండా (పంట మార్పిడి) వేరుశనగ పంట వేయడానికి ముందుకు వస్తున్నారన్నారు. రైతులను దృష్టిలో పెట్టుకొని మరో 200 క్వింటాళ్లు అదనంగా అందించా లని జిల్లా వ్యవసాయ అధికారిని కోరుతున్నట్లు తెలిపారు.

# వైభవంగా చెన్నకేశవ, సంజీవరాయ రథోత్సవం

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** మండలంలోని మల్లెవేముల గ్రామ సమీప ంలో ఉన్న వెల్లాల పుణ్య క్షేత్రంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం చెన్నకేశవ, సంజీవరాయ స్వామి రథోత్సవం వైభవంగా నిర్వహించారు. రథోత్సవ కార్యక్రమాన్ని ఆలయ చైర్మన్ జగదీశ్వరరెడ్డి, ఈవో నర్సయ్య, కమిటీ సభ్యులు ప్రారంభించారు. వేద పండితులు చెన్నకేశవ, సంజీవరాయ ఉత్సవమూర్తులకు ప్రత్యే క పూజలు, హోమాలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రథోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసారు.


రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

# ఆలయ భూముల వేలం

– దేవాదాయశాఖకు ఆదాయం


చెన్నకేశవస్వామి దేవాలయ దృశ్యం

**మిడ్తూరు, మేజర్‌న్యూస్ :** మిడ్తూ రు మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మిచెన్నకేశవ స్వామి ఆలయ భూముల వేలం ముగిసింది. ఈ వేలం పాటలో 32 మంది పాల్గొ న్నారు. చెన్నకేశవ స్వామి మరి యు రామేశ్వరస్వామి ఆలయ భూములకు వేలం పాట ముగి సింది. ప్రతి సభ్యుడు 2000ల రూపాయలు చెల్లించి 32 మంది వేలం పాటలో పాల్గొన్నారు. చెన్నకేశవ స్వామి 115 ఎకరాలకుగాను ఆలయ భూములకు కౌలుకు సంబంధించి వేలం పాటలో 8 లక్షల 62 వేల రూపాయలు రామేశ్వరస్వామి ఆలయం భూములకు కౌలుకు సంబంధించి 51 ఎకరానికి 2 లక్షల 81 వేల రూపాయలు ఆలయ భూములకు ఆదాయం చేకూరిందని ఎండోమెంట్ అధికారి ఏ.డి. వెంకటరమణ తెలిపారు. ఈ యొక్క ఆలయ భూములు ఒక్క సంవత్సరానికి మాత్రమే వర్తిస్తుందని ఆలయ అధికారి తెలిపారు. ఈ ఆలయ వేలం పాటలో ఆత్మకూరు గ్రూప్ టెంపుల్ ఈవో కార్తిక్, రికార్డు అసిస్టెంట్ నారాయణ, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

# ఏ.కోడూరులో నీటిపైపులైన్, వాల్వు ధ్వంసం

– పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన పంచాయతీ కార్యదర్శి



**బండిఆత్మకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని ఏ.కోడూరు గ్రామంలోని సుంకులమ్మ గుడి దగ్గర ఉన్న నీటి సరఫరా పైపులైన్, వాల్వును గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. నీటిసరఫరాకు అంతరాయం కలగడంతో సమాచారం తెలుసుకున్న పంచాయతీ కార్యదర్శి సుబ్బారావు పైపులైన్‌ను పరిశీలించి అనంతరం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గ్రామంలో కూడా గతంలో చాలా సార్లు నీటి సరఫరాకు అంతరాయం కలిగేలా పలు రకాల చర్యలకు పాల్పడ్డారని పోలీస్‌శాఖ తగు చర్యలు తీసుకొని నిందితులను పట్టుకోవాలని కోరారు. గ్రామంలో నీటి సరఫరాకు అంతరాయం కలిగించే వ్యక్తులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ఏ.కోడూరు గ్రామ ప్రజలు కోరారు. సాయంత్రం సర్పంచ్ మన్నె జ్ఞానభరణం ఆధ్వర్యంలో ధ్వంసమైన పైపు, వాల్వును పునరుద్ధరించి నీటి సరఫరా జరిగేలా చూశారు.

# సమయానుకూలంగా వ్యాక్సిన్లు ఇవ్వాలి


మాట్లాడుతున్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ప్రవీణ్‌కుమార్

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** గర్భిణీలు, పిల్లలకు సమయానుకూ లంగా వ్యాక్సిన్లు ఇవ్వాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. నగరంలో ని రోజా యూపీహెచ్‌సీలో జరుగు తున్న టీకాల కార్యక్రమాన్ని శనివా రం ఆయన పరిశీలించారు. గర్భిణీ స్త్రీలు, పిల్లలకు సంబంధించిన వ్యాక్సినేషన రికార్డులు, రిపోర్టులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఆర్1, ఎంఆర్2 వ్యాక్సిన్లు వంద శాతం పూర్తి చేయాలన్నారు. ఆ వివరాలను ఆర్‌సిహెచ్ పోర్టల్‌లో నమోదు అప్‌లోడ్ చేయాల న్నారు. అనంతరం ఐరన్ మాత్రలు, విటమిన్ సిరప్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి ఫాతిమా, డిస్ట్రిక్ట్ కమ్యూనిటీ మొబిలైజర్ ప్రసాద్, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి పెండింగ్ వేతనాలను విడుదల చేయాలి

– ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి రమేష్‌బాబు


మాట్లాడుతున్న రమేష్‌బాబు

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్:** రాష్ట్రవ్యా ప్తంగా దాదాపు 10వేల మంది సిబ్బంది ప్రకృతి వ్యవసాయంలో చాలీచాలని వేతనాలతో పని చేస్తున్నారని అలాంటి వారికి ప్రభుత్వం ప్రభుత్వం 16 నెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉండడం వల్ల వారి జీవితాలు అగమ్య గోచరంలో ఉన్నాయని తక్షణమే పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనకు పిలుపునిస్తామని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎం.రమేష్ బాబు హెచ్చరించారు. శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో ఆహార ఉత్పత్తులు, సంపదలు అన్నీ కలుషితమయ్యాయని అలాంటి తరుణంలో క్షేత్రస్థాయిలో పూర్వీకులు అనుసరించిన ప్రకృతి వ్యవసాయాన్ని కొనసాగించేందుకు, అవలంబిం చే సాగు మెలుకువలను నేర్పించే విధంగా పనిచేస్తున్న ప్రకృతి వ్యవసాయ ఉద్యోగులకు 16 నెలలుగా జీతాలు చెల్లించకపోవడం సిగ్గుచేటైన విషయమన్నారు. అందులో పని చేసే రాష్ట్రస్థాయి అధికా రులు, ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. వారికి ప్రతినెలా వేతనా లు కావాలి కానీ వీరికి వద్దా అని ఆయన అన్నారు. తక్షణమే వీరికి వేతనాలు చెల్లించాలని లేనిపక్షంలో ఆందోళన తప్పదన్నారు. ఈ కార్య క్రమంలో యూనియన్‌జిల్లా నాయకులు లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

# గజవాహనంపై లక్ష్మీ చెన్నకేశవుడు

**అవుకు, మేజర్‌న్యూస్:** శ్రీ భూలక్ష్మీ చెన్నేశవ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం శ్రీ స్వామి వారు గజవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఇరువురు దేవేరులతో కలిసి గజవాహనంపై ఉత్సవ మండపంలో శ్రీ స్వామి వారిని వేద పండితులు వేంచేపు చేశా రు. గజవాహనం అనగా శ్రీ లక్ష్మీదేవికి ప్రీతి పాత్రమైన వాహనమేకాకుండా శ్రీ మహా విష్ణు వు గజేంద్ర మోక్షంలో గజవాహనాన్ని రక్షిం చడం కూడా జరిగింది. ఈ కార్యక్రమంలో



ఉభయందార్లుగా బత్తిని మధుసూదన గౌడ్ కుటుంబ సభ్యులు పాల్గొని శ్రీ వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అవుకు రాజవంశీకుడు నంద్యాల త్రివిక్రమ వర్మ పలువురు రైతు సంఘం నాయకులు ప్రజలు పాల్గొని ఈ స్వామి వారికి పూజలు చేసి ఆశీర్వాదాలను పొందారు. పూజ అనంతరం అందరికీ తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. అనంతరం వైభవంగా గ్రామోత్సవాన్ని నిర్వహించారు.

## గ్రంథాలయానికి పుస్తకాలు విరాళం


పుస్తకాలను అందజేస్తున్న దృశ్యం

**బనగానపల్లెరూరల్, న్యూస్:** బనగానపల్లె గ్రంథా లయశాఖకు బనగానపల్లె నివాసి శ్రీమతి రాజేశ్వరీ (ఉపాధ్యాయురాలు) దాదా పుగా 3500విలువ గల ఎం.ఎ తెలుగు లిటరేచర్ పుస్తకాలు, ఏపీపీఎస్‌ఈ, గ్రూప్ 2 పుస్తకాలను గ్రంథాలయ అధికారి జలాల్ బషీర్ అహ్మద్‌కు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా గ్రం థాలయ అధికారి మా ట్లాడుతూ శ్రీమతి రాజే శ్వరీ వారి వద్ద ఉన్న పుస్తకాలు గ్రంథాలయానికి ఇచ్చినందుకు వారికి కృతజ్ఞతలను తెలిపారు. ఈ పుస్తకాలను వినియోగించుకొని ఎంతో మంది విద్యార్థులు వారి ఉద్యోగ సాధనకు ఈ పుస్తకాలు ఉప యోగపడతాయని తెలిపారు.

## ఇంటి చుట్టుపక్కల వారితో జాగ్రత్తగా ఉండండి..

**పత్తికొండ డిఎస్పీ శ్రీనివాస రెడ్డి...**



మాట్లాడుతున్న డిఎస్పీ శ్రీనివాస రెడ్డి

**హోలహర్వి, మేజర్ న్యూస్ :** ఇంటి చుట్టుపక్కల వారితో జాగ్రత్తగా ఉండాలని పిల్లలను ఒంటరిగా ఉంచకూడదని వారి కదలికలపై నిఘాఉంచాలని పత్తికొండ డి ఎస్పీ శ్రీనివాసరెడ్డి అన్నారు. శని వారం మండల కేంద్రమైన హోల హర్విలో ఇటీవల చిన్నారి బాలిక పై 50 ఏళ్ల వ్యక్తి కామవాంచ తో చిన్నారిని మభ్యపెట్టి చాక్లెట్, బిస్కెట్‌లు ఇచ్చి నమ్మించి పైశాచిక ఆనందం పొందారని ఇది చూసిన కొందరు విషయాన్ని చిన్నారి తల్లిదండ్రులు కు సమాచారం ఇవ్వగా వారు పోలీసు స్టేషన్ నందు చిన్నారిపై లైంగిక దాడి చేసిన వీరేష్ పై కేసు నమోదు చేసి బాలికను ఆసుపత్రికి తరలించారు నిందితుడు పరారీలో ఉన్నారని దీనిపై పత్తికొండ డిఎస్పీ శ్రీనివాస రెడ్డి హోలహర్వి లో విచారణ చేపట్టారు. కార్యక్రమంలో సిఐ వెంకటేశ్వర్లు,ఎస్సై నరేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

## బాలల హక్కును పరిరక్షించడం అందరి బాధ్యత



మాట్లాడుతున్న లీలావెంకటశేషాద్రి

**కర్నూలు లీగల్, మేజర్‌న్యూస్:** బాలల హక్కులను పరిరక్షించడం అందరి బాధ్యత అని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి బి.లీలావెంకటశేషాద్రి అన్నారు. అంతర్జాతీయ తప్పిపోయిన పిల్లల దినోత్సవం సందర్భంగా శనివారం నగరంలోని న్యాయ సేవ సదన్‌లో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్స్, రెవెన్యూ, జువెనైల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడి కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తప్పిపోయిన పిల్లలను గుర్తించడం, వారిని ఆశ్రమాల్లో అందరూ చేర్చాలన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అన్నారు. అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ సాంబశివుడు, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మనోహర్ పాల్గొన్నారు.

## ఘనంగా కర్నూల్ ఎంపి అభ్యర్థి బివై.రామయ్య జన్మదినం



**కర్నూలు స్పోర్ట్స్ ,మేజర్ న్యూస్ :** కర్నూల్ ఎంపి అభ్యర్థి బివై.రామయ్య జన్మదిన వేడుకలు శనివారం పట్టణ వైసీపీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. వైసీపీ ఎంపి అభ్యర్థి బివై.రామయ్య జన్మదినం సందర్భం గా చంద్రకళ బాయ్ ఆయనను కలిసి జన్మ దిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బివై. రామయ్య మాట్లాడుతూ,వచ్చేది వైసిపి ప్రభుత్వమే అని,జూన్ 4న వైసీపీ ప్రభజనం సృషిట&ంచడం ఖామయాన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం ముగ్గురి మృతి



**డోన్ ,మేజర్ న్యూస్ :** డోన్ మండలం ఉంగరాణిగుండ్ల గ్రామం వద్ద జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. వర్షంలో ద్విచక్ర వాహనం పై వెళ్తున్న ముగ్గురు యువకులను గుర్తు తెలియని వాహనం తీసుకొట్టడంతో ముగ్గురు యువకులు మృతి చెందారు. మృతులలో ముని, ప్రభాకర్‌లు కర్నూలు జిల్లా తుగ్గలి మం డలం లింగనాని దొడ్డి గ్రామానికి చెందినవారు కాగా ,దశరథ డోన్ మండలం చనుగొండ్ల గ్రామం నివాసి.

## సద్దాం హుసేన్‌ను పరామర్శించిన బీసీ రాజారెడ్డి



సద్దాం హుసేన్‌ను పరామర్శిస్తున్న బీసీ రాజారెడ్డి

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** బనగానపల్లె పట్టణంలోని శివనంది నగర్‌కు చెందిన టీడీపీ కార్యకర్త సద్దాం హుసేన్ అనారోగ్యంతో ఆసుపత్రి నందు సర్జరీ చేయించుకొని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటుండగా విషయం తెలుసుకున్న బనగానపల్లె మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి శనివారంనాడు వారి ఇంటికి వెళ్లి సద్దాంను పరామర్శించి వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో గ్రామ సేవకుడు మృతి

**అవుకుమేజర్,న్యూస్‌:** అవుకు మండలం కునుకుంట్ల గ్రామానికి చెందిన గ్రామ సేవకుడు జిట్టా రాముడు (59) అనారోగ్యంతో హైదరాబాదులోని ఓ ప్రవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందాడు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను పాణ్యం మాజీ ఎమ్మెల్యే సీనియర్ నాయకులు బిజ్జం పార్థసారధి రెడ్డి, గూడాల మురళీధర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డిలు వైద్యులతో మాట్లాడారు. మృతుడి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. మృతి చెందిన వ్యక్తి దాదాపు 40 సంవత్సరాలపాటు గ్రామ సేవకుడిగా కునుకుంట్ల గ్రామానికి సేవలందించాడు. గూడాల కుటుంబానికి అత్యంత సన్నిహితుడు గా ఉండేవాడు. మృతదేహానికి టీడీపీ సీనియర్ నాయకులు గూడాల శివరామిరెడ్డి, రెవెన్యూ సిబ్బంది నివాళులర్పించారు.

# ప్రారంభమైన ఉమెన్స్ ఫుట్‌బాల్ పోటీలు



పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** నగర శివారులోని రిడ్జ్ పాఠశాల లో శనివారం లక్ష్య ఉమెన్స్ ఫుట్ బాల్ పోటీలు ప్రారంభమ య్యాయి. ఈ పోటీలకు తెలుగు రాష్ట్రాల నుంచి 8జట్లు పాల్గొ న్నాయి. ఈ పోటీలను రిడ్జ్ పాఠ శాల అధినేత జి.గోపినాథ్, కర్నూలు జిల్లా ఫుట్‌బాల్ ప్రెసిడెంట్ ముప్పా రాజశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గోపినాథ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో ప్రతిభ చూపాలన్నారు. ముప్పా రాజశేఖర్ మాట్లాడుతూ ఉమెన్స్ ఫుట్‌బాల్ పోటీలకు అంతర్ రాష్ట్రాల్లో నుంచి ఇంతటి ఆదరణ రావడం గర్వించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫుట్‌బాల్ సెక్రటరీ శ్రీనివాసులు, కర్నూలు ఫర్‌మెన్ డిగ్రీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాసులు, టోర్నమెంట్ ఆర్గనైజర్ సెక్రటరీ బ్రహ్మకుమార్, లక్ష్య ఫుట్‌బాల్ కోచ్ పాల్‌విజయ్‌కుమార్, జగదీష్, మహేష్, శ్రీధర్, రాజశేఖర్, నాగేంద్ర, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# మెళకువలతో ఉత్తమ క్రీడాకారులుగా ఎదుగుతారు



**కర్నూలు స్పోర్ట్స్, మేజర్ న్యూస్:** క్రీడల్లో క్రీడాకారు లు మెళకువలు నేర్చుకుంటే ఉత్తమ క్రీడాకారులు ఎదు గుతారని జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు అన్నారు. నగరంలోని ఔట్ డోర్ స్టేడియంలో నిర్వహిస్తు న్న వేసవి అథ్లెటిక్స్ క్రీడా శిక్షణ శిబిరాన్ని ఆయన తని కీ చేశారు. ఈ సందర్భంగా భూపతిరావు మాట్లాడుతూ కర్నూలు నగర పాలక సంస్థ సౌజన్య ంతో నగర వ్యాప్తంగా 26వేసవి శిబిరాలను నిర్వహిస్తున్నామన్నారు. శిక్షణ క్యాంపులో పిల్లలకు మంచి శిక్షణ ఇవ్వాలన్నారు. క్రీడాకారులకు అవసరమైన క్రీడా పరికరాలను అందుబాటులో ఉంచామన్నారు. ఆయన వెంట శిక్షకులు శివ, ఇస్మాయిల్ ఉన్నారు.

# నంద్యాల పై అల్లు అర్జున్ ఎఫెక్ట్

**-విఆర్ కు మరో ఎస్ బి హెడ్ కానిస్టేబుల్**

**నంద్యాల, మేజర్ న్యూస్:**

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నంద్యాల పర్యటనపై పోలీస్ శాఖలో మరో ఎస్ బి కానిస్టేబుల్ వి ఆర్ వేటు పడింది. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ప్రచారం చివరి రోజు నంద్యాలలో అల్లు అర్జున్ పర్యటించిన విషయం పాఠకులకు విధితమే. ఎన్నికల అధికారుల అనుమతి లేకుండా అల్లు అర్జున్ నంద్యాలలో పర్యటించడంతో ఎన్నికల సంఘం తీవ్రంగా పరిగణించింది. ఆయన పర్యటనను అడ్డుకోవడంలో పోలీసులు నిర్లక్ష్యం వహించారని ఎన్నికల సంఘం ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం పాఠకులకు విధితమే. ఇప్పటికే నంద్యాల టూ టౌన్ ఎస్ బి హెడ్ కానిస్టేబుల్ స్వామి నాయక్ ను పోలీస్ ఉన్నతాధికారులు విఆర్ కు పంపారు శుక్రవారం రాత్రి నంద్యాల రూరల్ ఎస్ బి హెడ్ కానిస్టేబుల్ నాగరాజును విఆర్ కు పంపుతూ పోలీస్ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. అల్లు అర్జున్ నంద్యాల పర్యటనపై కర్నూలు జిల్లా గత డిఐజి సెంథిల్ కుమార్ విచారణ జరిపిన విషయం పాఠకులకు విధితమే. ఆయన నివేదికను రాష్ట్ర పోలీస్ ఉన్నతాధికారులకు అందజేసినట్లు తెలుస్తోంది. నివేదిక పై పోలీసు ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలకు ఉపక్రమిస్తారని పోలీస్ శాఖలో తీవ్ర ఆందోళన కనిపిస్తుంది.

# నవనారసింహక్షేత్రం అహోబిలం

**ఆళ్లగడ్డ మేజర్‌న్యూస్‌:** నల్లమల అభయారణ్యంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అహోబిలం ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతోంది. నరసిహస్వామి నవరూపాలలో దర్శనమిస్తూ భక్తుల కోరికలు తీరుస్తూ పూజ లందుకోవడం అహోబిల క్షేత్ర విశిష్టత. స్వామి దర్శనానికి మనరాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాలైన తమిళనాడు,కర్ణాటక, మహారాష్ట్రల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో రావడం జరుగుతోంది. అహోబిలేసునికి ప్రతి సంత్సరం ఫాల్గుణ పంచమి నుండి ప్రారంభమై పౌర్ణమితో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. 108 దివ్యక్షేత్రాలలో నవనారసింహులు వెలసిన అహోబిల క్షేత్రం ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకొంది. ప్రహ్లాదుని రక్షించేందుకు హిరణ్య కశిపుడిని సంహరించుటకు ఉగ్రరూపంతో శ్రీ మహా విష్ణువు ఆవిర్భవించిన క్షేత్రం ఈ అహోబిలం .మహాభక్తుడైన ప్రహ్లాదుడు జన్మించిన ఈ అహోబిల క్షేత్రం దగ్గరలోని భవనాసిని నది అత్యం త పవిత్రమైనది. ఈ నదిలో స్నానమాచరిస్తే సర్వపాపాలు తొలగిపోతాయని భక్తుల నమ్మకం .ఎగువ,దిగువ అహోబిలం అను ముఖ్య పేర్లతో ఈ అహోబిల క్షేత్రం పిలువబడుతోంది. ఎగువ అహోబిలంలో నరసింహస్వామి స్వయంభువుగా వెలిశాడు. ఈ నల్లమల అభయారణ్యంలో నవనారసింహులు కారంజ,అహోబల, జ్వాల, పావన,ఛత్రవట,భార్గవ,యోగానంద,వరాహ,మాలోల అనే పేర్లతో స్వామి దర్శనమిస్తున్నాడు. స్వామి జన్మనక్షత్రమైన స్వాతి ని పురస్కరించుకొని స్వాతి వేడుకలు ప్రతి నెలా జరగుతున్నాయి. స్వాతి నాడు నవనారసింహ క్షేత్రాలను దర్శించుకుంటే కోరికలు తీరుతాయని పురాణాలు చెబుతున్నాయి. పర్వత శిఖరాల కొండ చరియలపై రకరకాల ఎత్తైన వృక్ష సంపద నిండి ,మనోజ్ఞమైన లోయ ఒక వైపు ఉండగా, మరో వైపు స్పటిక జలం శిలాస్పర్శతో గంగ గలగల రావాలు చేస్తుండగా,భవనాసిని నది కొండ మోదల్లో నుండి బుసలు కొడుతూ నెమ్మదిగా పాకే కొండ శిలువల్లాగా గోచరిస్తుంది. ఈ లోయ వెంట భక్తులు నమోనారసింహ అంటూ ముందుకు సాగుతారు.కోనేరు దాటితే మరకు కొన్ని మంటపాలు ,భైరవకుండం ,ఆలయ రాజగోపురం కనిపిస్తుంది. అక్కడ ఆలయంలో స్వయంభువుగా అహోబిలేసుడు మరకు దర్శనమిస్తాడు. దిగువ అహోబిల ఆలయంలో శ్రీప్రహ్లాద వరదరాయలు ,భూదేవి,శ్రీదేవి దర్శనమిస్తారు. ప్రధాన ఆలయం ప్రక్కనే గోదాదేవి ప్రత్యేక మండపంలో మనకు దర్శనమిస్తుంది. ప్రతి రోజు ఉత్సవ మూర్తులకు పూజాకార్యక్రమాలు నిర్వహించి గ్రామోత్సవం చేస్తారు. దిగువ అహోబిల ఆలయానికి సుమారు 2కి.మీ.దూ రంలో భార్గవ క్షేత్రం,ఆజ్ఞేయదిశలో 2కి.మీ.దూరంలో యోగానంద క్షేత్రం,అక్కడికి దగ్గరలోనే ఛత్రవట క్షేత్రం, ఎగువ అహోబిలానికి 3కి.మీ.దూరంలో వరాహ క్షేత్రం,ఎగువ అహోబిలానికి దగ్గరలో కారింజ క్షేత్రం ఉంది. ఎగువకు 2కి.మీ.దూరంలో మాలోల క్షేత్రం, 6కి.మీ.దూరంలో పావన క్షేత్రం ఉంది. ఎగువకు దాదాపు 8కి.మీ.దూరంలో ఉక్కుస్తంభముంది. ఇక్కడకు చేరుకోవాలంటే కష్ట సాధ్యమైనదిగా ఉంటుంది. ఈ నవనారసింహ క్షేత్రాలను చూసేందుకు దిగువ క్షేత్రం నుండి ప్రైవేటు వాహనాలు ఉన్నాయి. 46 వపీఠాధిపతుల ఆశిస్సులతో ఈ క్షేత్రాన్ని మరో తిరుమలగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టడం జరుగుతోంది. వైష్ణవ సాంప్రదాయాలకు ప్రతీకగా ,ఆధ్యాత్మిక కేంద్ర ంగా విరాజిల్లుతున్న అహోబిలం మరింత అభివృద్ధి కావాలని ఆశిద్దాం ..



సూర్య



# విద్య, ఉద్యోగ సమాచారం



**తెలంగాణ దోస్త్ (DOST) నోటిఫికేషన్**

రాష్ట్రంలోని డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం డిగ్రీ ఆన్‌లైన్ సర్వీస్ తెలంగాణ (DOST-2024) నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. దీని ద్వారా ఉస్మానియా, కాకతీయ, తెలంగాణ, మహాత్మా గాంధీ, పాలమూరు, శాతవాహన, మహిళా యూనివర్సిటీ, జేఎన్‌టీయూ, పాలిటెక్నిక్‌లో డీ-ఫార్మా కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. ఈ నోటిఫికేషన్ కింద తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వెయ్యికిపైగా డిగ్రీ కాలేజీలలో 2024-25 విద్యా సంవత్సరానికి గానూ వివిధ డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పించనున్నారు. ఈ ఏడాది దాదాపు నాలుగున్నర లక్షల సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు రూ.200 చెల్లించాల్సి ఉంటుంది.

**మే 6 నుంచీ రిజిస్ట్రేషన్లు**

మొత్తం మూడు విడుతల్లో అడ్మిషన్ ప్రక్రియను నిర్వహిస్తారు. మొదటి ఫేస్ రిజిస్ట్రేషన్లు మే 6న ప్రారంభమవుతాయి. ఈ నెల 25 వరకు విద్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేసుకున్న విద్యార్థులు మే 15 నుంచి 27 వరకు వెబ్ అప్షన్స్ ఇచ్చుకోవచ్చు. జూన్ 3న సీట్లను కేటాయిస్తారు. జూన్ 4 నుంచి 10వ తేదీ వరకు విద్యర్థులు సంబంధిత కాలేజీల్లో సెల్ఫ్ రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది.

సెకండ్ ఫేస్ రిజిస్ట్రేషన్ జూన్ 4న ప్రారంభమవుతుంది. 13వ తేదీవరకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. జూన్ 4 నుంచి 14 వరకు వెబ్ అప్షన్స్ చేసుకోవచ్చు. ఇక జూన్ 18న సీట్లను కేటాయిస్తారు. సీట్లు పొందిన విద్యార్థులు సంబంధిత కాలేజీల్లో జూన్ 19 నుంచి 24వ తేదీలోపు సెల్ఫ్ రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది.

మూడో విడుత రిజిస్ట్రేషన్ జూన్ 19న ప్రారంభమవుతుంది. జూన్ 25 వరకు అభ్యర్థులు తమ పేర్లను రిజిస్టర్ చేసుకోవచ్చు. అదే నెల 19 నుంచి 26 వరకు వెబ్ అప్షన్స్ ఇవ్వవచ్చు. జూన్ 29న సీట్లను కేటాయిస్తారు. అదే రోజు నుంచి జూలై 3 వరకు విద్యార్థులు సెల్ఫ్ రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది. కాగా, మూడో విడుత రిజిస్ట్రేషన్లకు విద్యార్థులు రూ.400 చెల్లించాల్సి ఉంటుంది.

జూలై 7 నుంచి తరగతులు ప్రారంభమవుతాయి.

**ఏపీ ఈఏపీసెట్ హాల్‌టికెట్లు విడుదల..**

ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇంజినీరింగ్, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్-2024 (ఈఏపీసెట్) అడ్మిట్ కార్డులు మే 7వ తేదీన విడుదలకానున్నాయి. ఈ ఏడాది ఈఏపీసెట్ 2024 పరీక్షను జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ కాకినాడ (జేఎన్‌టీయూకే) నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది ఈఏపీసెట్ దరఖాస్తులు భారీగా పెరిగాయి. ఇప్పటి వరకూ దాదాపు 3,54,235 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. మే 12 వరకు దరఖాస్తుకు అవకాశం ఉండటంతో దరఖాస్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.

రూ.5000 ఆలస్య రుసుంతో మే 10వ తేదీ వరకు, రూ.10 వేల ఆలస్య రుసుంతో మే 12 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలు మే 16, 17 తేదీల్లో జరుగుతాయి. ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశ పరీక్షలు మే 18 నుంచి 23వ తేదీ వరకు జరుగనున్నాయి.

ఈ నోటిఫికేషన్ ద్వారా 2024-25 విద్యా సంవత్సరానికి గానూ ఆంధ్రప్రదేశ్‌లోని యూనివర్సిటీలు, ప్రైవేట్ అన్‌ఎయిడెడ్, అఫిలియేటెడ్ ప్రొఫెషనల్ కాలేజీల్లో. బీఈ, బీటెక్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు.

**తెలంగాణ టెట్ పరీక్షల తేదీలు....**

తెలంగాణ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్ 2024) పరీక్షల షెడ్యూల్ విద్యాశాఖ విడుదల చేసింది. టెట్ పరీక్షలు మే 20 నుంచి జూన్ 2వ తేదీ వరకు ఆన్‌లైన్ విధానంలో జరగనున్నాయి. వరంగల్, నల్గొండ, ఖమ్మం




జిల్లాల్లో మే 27వ తేదీన పట్టభద్ర ఎన్నికలు జరగనుండటంతో ఈ తేదీన ఎలాంటి పరీక్ష లేకుండా విద్యాశాఖ షెడ్యూల్‌ను రూపొందించింది.

**తెలంగాణ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టీఎస్ సెట్)-2024**

తెలంగాణరాష్ట్రంలోని యూనివర్సిటీలు, కాలేజీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్, లెక్చరర్ పోస్ట్‌లకు అభ్యర్థులను ఎంపిక చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్ (సెట్) నోటిఫికేషన్ విడుదల చేసింది . మే 14 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం అవుతాయి. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకోవచ్చు. దాదాపు 29 సబ్జెక్టుల్లో ఈ పరీక్ష నిర్వహిస్తారు.

కనీసం 55 శాతం మార్కులతో సంబంధి సబ్జెక్టులో ఎంఏ, ఎంస్సీ, ఎంకాం, ఎంబీఏ, ఎంఎల్ఐఎస్సీ, ఎంఈడీ, ఎంపీఈడీ, ఎంసీజే, ఎల్ఎల్ఎం, ఎంసీఏ, ఎంటెక్ (సీఎస్ఈ, ఐటీ).. వంటి ఏదైనా మాస్టర్స్ డిగ్రీలో ఉత్తీర్ణులైన వారు ఈ పరీక్ష రాసేందుకు అర్హులు.

స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్ రాసేందుకు గరిష్ఠ వయోపరిమితి అంటూ ఏమీ ఉండదు. ఏ వయసు వారైనా ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

**ముఖ్యమైన తేదీలు ..**

ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభ తేదీ: మే 14, 2024.

ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: జులై 2, 2024.

ఆలస్య రుసుంతో దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ: జులై 26, 2024.

హాల్ టికెట్లు డౌన్‌లోడ్ ఎప్పటి నుంచంటే: ఆగస్టు 20, 2024 నుంచి

తెలంగాణ సెట్ 2024 పరీక్ష తేదీలు: ఆగస్టు 28, 29, 30, 31 తేదీల్లో జరుగుతుంది

**పరీక్ష విధానం..**

తెలంగాణ సెట్ 2024 పరీక్ష పూర్తిగా ఆబ్జెక్టివ్ టైప్‌లో ఉంటుంది. మొత్తం రెండు పేపర్లకు పరీక్ష ఉంటుంది. పేపర్ 1లో 50 ప్రశ్నలకు 100 మార్కులు కేటాయిస్తారు. పేపర్ 2లో 100 ప్రశ్నలకు గానూ 200 మార్కులు కేటాయిస్తారు. ఆన్‌లైన్ విధానంలో జరిగే ఈ పరీక్షను మొత్తం 3 గంటల్లో నిర్వహిస్తారు.

**తెలంగాణ 'పది' అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల టైం టేబుల్**

తెలంగాణ పదో తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం పాఠశాల విద్యాశాఖ పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూలును మే 2న విడుదల చేసింది. ఆలస్య రుసుం లేకుండా మే 16వ తేదీ వరకు పరీక్ష ఫీజు చెల్లించవచ్చు.

పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 3 నుంచి 13 వరకు జరుగుతాయి. ఒకటి లేదా రెండు లేదా మూడు సబ్జెక్టులకు పరీక్ష రాయాలనుకునే విద్యార్థులు రూ.110 చెల్లించాలి, మూడు అంత కంటే ఎక్కువ సబ్జెక్టులకు రూ.125 ఫీజు చెల్లించాలి.

తెలంగాణ పదో తరగతి 2024 అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ **పరీక్షల టైం టేబుల్ ..**

జూన్ 3వ తేదీ - తెలుగు, ఫస్ట్ ల్యాంగ్వేజ్‌లో కాంపోజిట్ కోర్సు-1, కాంపోజిట్ కోర్సు-2 పరీక్షలు

జూన్ 5వ తేదీ - సెకండ్ ల్యాంగ్వేజ్

జూన్ 6వ తేదీ -ఇంగ్లిష్

జూన్ 7వ తేదీ - గణితం,

జూన్ 8వ తేదీ - భౌతికశాస్త్రం,

జూన్ 10వ తేదీ - జీవశాస్త్రం,

జూన్ 11వ తేదీ - సాంఘికశాస్త్రం,

జూన్ 12వ తేదీన ఓఎస్ఎస్‌సీ ప్రధాన భాష (సంస్కృతం, అరబిక్) పేపర్-1

జూన్ 13వ తేదీన ఓఎస్ఎస్‌సీ ప్రధాన భాష (సంస్కృతం, అరబిక్) పేపర్-2 పరీక్షలు

అన్ని పరీక్షలు ఆయా తేదీల్లో ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహిస్తారు. సైన్స్ పరీక్షలు మాత్రం ఉదయం 9.30 నుంచి 11 గంటల వరకు జరుగుతాయి. ఫస్ట్ ల్యాంగ్వేజ్ కాంపోజిట్ కోర్సుల పరీక్షలు ఉదయం 9.30 నుంచి 12.50 గంటల వరకు జరుగుతాయి.

**10వతరగతి షార్ట్ మెమోలు**

ఆంధ్రప్రదేశ్‌లో 10వతరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలను ఏప్రిల్ 22వ తేదీన విడుదల చేసిన సంగతి తెలిసిందే. తాజాగా విద్యార్థుల మార్కులకు సంబంధించిన షార్ట్ మెమోలు (విద్యార్థుల ఫొటోతో కూడిన మార్కుల మెమోలను) ఎస్ఎస్‌సీ బోర్డు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. విద్యార్థులు సంబంధిత పాఠశాలల ద్వారా మెమోలు పొందవచ్చు. ఇంటర్ ప్రవేశాల సమయంలో ఈ షార్ట్ మెమోలను ఉపయోగించుకోవచ్చు

**పాలిసెట్ తుది కీ...**

ఏప్రిల్ 30వ తేదీన పాలిసెట్ ప్రాథమిక కీ విడుదల చేసి దీనిపై అభ్యంతరాలను కూడా స్వీకరించారు. అనంతరం ఫైనల్ కీని అధికారిక వెబ్‌సైట్‌లో ఉంచారు. ఏపీ పాలిసెట్ పరీక్ష ఏప్రిల్ 27వ తేదీన జరిగింది. ఈ పరీక్ష ఫలితాలను మే 10వ తేదీలోపు ప్రకటించేందుకు సాంకేతిక విద్యా శాఖ కసరత్తు చేస్తుంది. ఈ ఏడాది ఏపీ పాలిసెట్ -2024 పరీక్షకు మొత్తం 1,59,989 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఏప్రిల్ 27వ తేదీన జరిగిన పరీక్షలకు 1,41,978 (88.74 శాతం) మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు.

**మే 24న తెలంగాణ పాలిసెట్ పరీక్ష**

తెలంగాణ పాలిసెట్ ప్రవేశ పరీక్ష మే 24వ తేదీన జరగనుంది. ఏప్రిల్ 28వ తేదీతో దరఖాస్తుల గడువు ముగిసింది. అయితే.. రూ.300 ఆలస్య రుసుంతో మే 20 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంది. ఆసక్తిగల విద్యార్థులు https://polycet.sbtet.telangana.gov.in వెబ్‌సైట్ ద్వారా అప్లయ్ చేసుకోవచ్చు

**ఏపీ ఐసెట్ హాల్‌టికెట్లు విడుదల..**

ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్-2024 హాల్‌టికెట్లను రాష్ట్ర ఉన్నత విద్యామండలి విడుదల చేసింది. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు రిజిస్ట్రేషన్ నంబర్, క్వాలిఫయింగ్ ఎగ్జామ్ హాల్‌టికెట్ నంబర్, పుట్టిన తేదీ వివరాలతో హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. I CET 2024 పరీక్షను అనంతపురంలోని శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం నిర్వహించనుంది. ఐసెట్ 2024 ద్వారా 2024-25 విద్యా సంవత్సరానికి ఏపీ రాష్ట్రంలో విశ్వవిద్యాలయాలు, అనుబంధ కళాశాలల్లో ఫుల్ టైం ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. అభ్యర్థులకు మే 6, 7వ తేదీల్లో ఐసెట్ ప్రవేశ పరీక్ష రెండు షిఫ్టుల్లో నిర్వహిస్తారు. పరీక్ష అనంతరం మే 8వ తేదీన ప్రిలిమినరీ కీ.. జూన్ 20వ తేదీన ఫలితాలు విడుదల చేయనున్నారు. శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఏపీ ఐసెట్ 2024 పరీక్షను ఆన్‌లైన్ మోడ్‌లో నిర్వహిస్తుంది.

## యూపీఎస్సీ 2025 పరీక్షల షెడ్యూల్

**UNION PUBLIC SERVICE COMMISSION**
**PROGRAMME OF EXAMINATIONS/RECRUITMENT TESTS (RTs) -2025**

| Sl. No. | Name of Examination | Date of Notification | Last Date for receipt of Applications | Date of commencement of Exam | Duration of Exam |
|---|---|---|---|---|---|
| 1. | **Reserved for UPSC RT/ Examination** | | | **11.01.2025 (Saturday)** | **2 DAYS** |
| 2. | Combined Geo-Scientist (Preliminary) Examination, 2025 | 04.09.2024 | 24.09.2024 | 09.02.2025 (Sunday) | 1 DAY |
| 3. | Engineering Services (Preliminary) Examination, 2025 | 18.09.2024 | 08.10.2024 | 09.02.2025 (Sunday) | 1 DAY |
| 4. | CBI (DSP) LDCE | 27.11.2024 | 17.12.2024 | 08.03.2025 (Saturday) | 2 DAYS |
| 5. | CISF AC(EXE) LDCE-2025 | 04.12.2024 | 24.12.2024 | 09.03.2025 (Sunday) | 1 DAY |
| 6. | N.D.A. & N.A. Examination (I), 2025 | 11.12.2024 | 31.12.2024 | 13.04.2025 (Sunday) | 1 DAY |
| 7. | C.D.S. Examination (I), 2025 | | | | |
| 8. | Civil Services (Preliminary) Examination, 2025 | 22.01.2025 | 11.02.2025 | 25.05.2025 (Sunday) | 1 DAY |
| 9. | Indian Forest Service (Preliminary) Examination, 2025 through CS(P) Examination 2025 | | | | |
| 10. | **Reserved for UPSC RT/ Examination** | | | **14.06.2025 (Saturday)** | **2 DAYS** |
| 11. | I.E.S./I.S.S. Examination, 2025 | 12.02.2025 | 04.03.2025 | 20.06.2025 (Friday) | 3 DAYS |
| 12. | Combined Geo-Scientist (Main) Examination, 2025 | | | 21.06.2025 (Saturday) | 2 DAYS |
| 13. | Engineering Services (Main) Examination, 2025 | | | 22.06.2025 (Sunday) | 1 DAY |
| 14. | **Reserved for UPSC RT/ Examination** | | | **05.07.2025 (Saturday)** | **2 DAYS** |
| 15. | Combined Medical Services Examination, 2025 | 19.02.2025 | 11.03.2025 | 20.07.2025 (Sunday) | 1 DAY |
| 16. | Central Armed Police Forces (ACs) Examination, 2025 | 05.03.2025 | 25.03.2025 | 03.08.2025 (Sunday) | 1 DAY |
| 17. | **Reserved for UPSC RT/ Examination** | | | **09.08.2025 (Saturday)** | **2 DAYS** |
| 18. | Civil Services (Main) Examination, 2025 | | | 22.08.2025 (Friday) | 5 DAYS |
| 19. | N.D.A. & N.A. Examination (II), 2025 | 28.05.2025 | 17.06.2025 | 14.09.2025 (Sunday) | 1 DAY |
| 20. | C.D.S. Examination (II), 2025 | | | | |
| 21. | **Reserved for UPSC RT/ Examination** | | | **04.10.2025 (Saturday)** | **2 DAYS** |
| 22. | **Reserved for UPSC RT/ Examination** | | | **01.11.2025 (Saturday)** | **2 DAYS** |
| 23. | Indian Forest Service (Main) Examination, 2025 | | | 16.11.2025 (Sunday) | 7 DAYS |
| 24. | S.O./Steno (GD-B/GD-I) LDCE | 17.09.2025 | 07.10.2025 | 13.12.2025 (Saturday) | 2 DAYS |
| 25. | **Reserved for UPSC RT/ Examination** | | | **20.12.2025 (Saturday)** | **2 DAYS** |

**Note: The dates of notification, commencement and duration of Examinations/ RTs are liable to alteration, if the circumstances so warrant.**

పోటీ పరీక్షల ప్రత్యేకం

APPSC, TSPSC Group-1, 2 DSC Police Exams

# కరెంట్ అఫైర్స్

**1.** ఇటీవల" క్రిటికల్ మినరల్స్ సమ్మిట్ **2024** " ఎక్కడ జరిగింది?
1. హైదరాబాద్ 2. చెన్నై
3. న్యూఢిల్లీ 4. మధ్యప్రదేశ్

**2.** ఇటీవల" గోల్డ్మాన్ ఎన్విరాన్మెంటల్ ప్రైజ్ **2024** కి ఎంపికైన వారు ఎవరు ?
1. రాజేంద్రసింగ్ 2. తులసిగౌడ
3. అలోక్శుక్ల 4. రమేష్అగర్వాల్

**3.** భారతీయ హిమాలయ నది పరివాహక ప్రాంతాలలో గల సరస్సుల విస్తరణ పై ఇటీవల ఏ సంస్థ ఉపగ్రహ డేటా అధారిత విశ్లేషణను విడుదల చేసింది?
1. ISRO 2. DRDO
3.CSIR 4.NDMA

**4.** ఇటీవల అర్థిక అభివృద్ధిని ఉత్తేజపరిచేందుకు వాహన దిగుమతి పరిమితులను ఎత్తివేయాలని ఏ దేశం ఆలోచిస్తోంది?
1. బంగ్లాదేశ్ 2. శ్రీలంక
3. నేపాల్ 4. మయన్మార్

**5.** స్వలింగ సంబంధాలను నేరంగా పరిగణించేచట్టాన్ని ఏదేశ పార్లమెంట్ ఇటీవల ఆమోదించింది?
1. ఇరాన్ 2. ఇరాక్
3. వియత్నం 4. ఈజిప్ట్

**6.** ఇటీవల ఏ IIT "పోర్టబుల్ పవర్ టెక్నాలజీ కింద అభివృద్ధి చేసిన తేలికపాటి, కంపాక్ట్ ఇన్వర్టర్ కు పేటెంట్ను పొందింది?
1. IIT మద్రాస్
2. IIT పాట్నా
3. IIT కాన్పూర్
4. IIT బాంబే

**7.** ప్రతి సంవత్సరం ఏ రోజును"ప్రపంచ ట్యూనాడేగా "జరుపుకుంటారు?
1. 1 మే 2. 2 మే
3. 3 మే 4. 4 మే

**8.** ప్రపంచంలో అతిపెద్ద విమానాశ్రయం " అల్మక్తుమ్" అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ఏనగరం నిర్మిస్తుంది?
1. బొంబాయి 2. దుబాయ్
3. లండన్ 4. న్యూయర్క్

**9.** అడవి మంటల కారణంగా ఇటీవల వార్తల్లో కనిపించిన "భీమ్ తాల్ సరస్సు "ఏ రాష్ట్రంలో ఉంది?
1. గుజరాత్ 2. కేరళ
3. ఉత్తరఖాండ్ 4. పంజాబ్

**10.** IQ Air ప్రకారం" మే **2 2024** నాటికీ ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరం గాఏ నగరాన్ని గుర్తించడం జరిగింది?
1. ఖాట్మండు 2. న్యూఢిల్లీ
3. హైదరాబాద్ 4. ముంబై

**11.** ఇటీవల, UPI లాంటి తక్షణ చెల్లింపు సేవలు కోసం NPCI ఏఆఫ్రికాన్దేశంతోఒప్పందం కుదుర్చుకుంది?
1. నమీబియా 2. టాంజనియా
3. కెన్యా 4. నైజీరియా



ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరంగా ఏ నగరాన్ని గుర్తించారు..?

**12.** ఇటీవల "గ్రీన్అస్కార్వైట్లీగోల్డ్" అవార్డు2024 ను అందుకున్న వన్యప్రాణి జీవ శాస్త్రవేత్త?
1. తులసిగౌడ
2. పూర్ణిమ దేవి బర్మన్
3. అలీస్టార్గ్
4. అమృతదేవి

**13.** ఇటీవల విడుదలైన OECD నివేదిక ప్రకారం **2024 -25** లో భారత అర్థిక వ్యవస్థ అంచనా వృద్ధిరేటు ఎంత?
1. 5.5% 2. 6.6%
3. 7.2% 4. 7.8%

**14.** ఇటీవల జియోలాజికల్ సర్వే అఫ్ ఇండియా (GSI) అన్వేషకులు మేఘాలయాల్లోని ఏ కొండల్లో పురాతన శిలాజాలను కనుగొన్నారు?
1. దక్షిణ గారో కొండలు
2. తూర్పు ఖాసీ కొండలు
3. పశ్చిమ ఖాసీ కొండలు
4. జైంతీయహిల్స్

**15.** జోరేమియామునలే ఇటీవల ఏ దేశానికి కొత్త ప్రధానమంత్రిగా నియమితులయ్యారు?
1. మాల్దీవులు 2. సోలమన్ద్వీపం
3. మారిషస్ 4. సింగపూర్

**16.** ఇటీవల భారత దేశపు మొట్టమొదటి "ఆస్ట్రో టూరిజం ప్రచారమైన " నక్షత్ర సభను "ఏ రాష్ట్రం ప్రారంభించింది?
1. ఉత్తరాఖండ్ 2. హర్యానా
3. హిమాచల్ ప్రదేశ్ 4. రాజస్థాన్

**17.** అరావళి పరిధిలో "అక్రమ మైనింగ్ ను నిలిపివేయాలని సుప్రీంకోర్టు ఇటీవల ఏ రాష్ట్రాన్ని ఆదేశించింది?
1. గుజరాత్ 2. హర్యానా
3. రాజస్థాన్ 4. పంజాబ్

**18.** ఈ క్రింది వాటిలో సరైన అంశాలను గుర్తించండి?
1. ప్రపంచ నవ్వుల దినోత్సవం ను ప్రతి సంవత్సరం మే మొదటి ఆదివారం నాడు జరుపుకుంటారు.
2. ప్రపంచ నవ్వుల దినోత్సవంను తొలిసారిగా 1998 లోమే10 న ముంబైలో జరుపుకున్నారు
3. 1998లో ప్రపంచవ్యాప్త నవ్వుల యోగ ఉద్యమాన్ని డాక్టర్ మదన్ కటారియా ప్రారంభించారు
4. పైవన్నీ సరైనవే

**19.** వరల్డ్ ప్రెస్ ఫ్రీడమ్ ఇండెక్స్ **2024** లో భారత్ యొక్క స్థానం?
1. 159 2. 161
3. 155 4.175

**20.** ప్రపంచంలో టాప్**-10** మిల్లెట్ ఉత్పత్తి చేసే దేశాల జాబితా **(2024)** సంవత్సరానికిగాను ఏ దేశం మొదటి స్థానంలో నిలిచింది?
1. భారతదేశం 2. నైజీరియా
3. చైనా 4. సూడన్

**జవాబులు:**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1)3 | 2)3 | 3)1 | 4)2 | 5)2 | 6)2 |
| 7)2 | 8)2 | 9)3 | 10)1 | 11)1 | 12)2 |
| 13)2 | 14)1 | 15)2 | 16)1 | | |
| 17)3 | 18)4 | | | | |
| 19)1 | 20)1 | | | | |



యన్.జగదీష్,
ఫ్యాకల్టీ, S. V అకాడమీ,
తిరుపతి.

# ఏపీ ట్రిపుల్ ఐటీ ప్రవేశాలు..

**ఇంటర్తో పాటు 6 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ ఇంజనీరింగ్ కోర్సులను అందించేందుకు రాజీవ్ గాంధీ విజ్ఞాన సాంకేతిక విశ్వవిద్యాలయం 2024-25 విద్యా సంవత్సరానికి ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. నాణ్యమైన విద్యను చేరువచేయడంగా నిలిచిన ట్రిపుల్ ఐటీలు గ్రామీణ విద్యార్థులకు వరంగా పేర్కొనవచ్చు.**



అంధ్రప్రదేశ్లో రాజీవ్ గాంధీ విజ్ఞాన సాంకేతిక విశ్వ విద్యాలయం నాలుగు ట్రిపుల్ ఐటీ క్యాంపస్లను అర్కే వ్యాలీ, నూజివీడు, శ్రీకాకుళం, ఒంగోలులలో నిర్వహిస్తోంది. 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్-బీటెక్ (రెండేళ్ల ఇంటర్, నాలుగేళ్ల బీటెక్) ప్రవేశాలకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 8వ తేదీ ఉదయం 11 గంటల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. జూన్లో ప్రవేశాల ప్రక్రియను ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటు న్నారు. జులై నెలలో తరగతులు ప్రారంభమయ్యే లవకాశం ఉంది. అభ్యర్థులు వివరాలను https:// www.rgukt.in వెబ్సైట్ ద్వారా తెలుసుకోవచ్చు.

**మొత్తం 4400 సీట్లు :** నాలుగు ట్రిపుల్ ఐటీ క్యాంపస్లలో మొత్తం 4,400 సీట్లు భర్తీ చేస్తారు. వీటిలో అంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్యార్థులకు 85శాతం సీట్లు కేటాయిస్తారు.

మిగిలిన 15 శాతం సీట్లకు అంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పాటు తెలంగాణ విద్యార్థులు పోటీపడవచ్చు. ఈ సీట్లను తెలంగాణ, ఏపీ విద్యార్థులకు ఓపెన్ మెరిట్ కింద కేటాయిస్తారు.

**అర్హత:**

గుర్తింపు పొందిన బోర్డు నుంచి పదో తరగతి పాసైన విద్యార్థులు మాత్రమే ప్రవేశాలకు అర్హులు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు ప్రాధాన్యం ఉంటుంది. పభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదివిన విద్యార్థులకు 4 శాతం డిప్రివేషన్ స్కోర్ను జోడించి మెరిట్ ఆధారంగా విద్యార్థులను ఎంపిక చేస్తారు.

**రిజర్వేషన్ వివరాలు**

మొత్తం సీట్లలో ఎస్సీలకు 15%,ఎస్టీలకు 6%, బీసీ-ఎ లకు 7%,బీసీ-బీలకు 10%, బీసీ-సీ లకు 1%,బీసీ-డిలకు 7%,బీసీ-ఇలకు 4%,వికలాంగులు (పీహెచ్లకు) 5%,సైనికోద్యోగుల పిల్లలకు 2%,ఎన్సీసీ 2%, క్రీడాకారులు, స్పోర్ట్స్కు చెరో అర శాతం రిజర్వేషన్ కేటాయించారు.

బాలికలకు అన్ని కేటగిరీలలో మూడోవంతు సీట్లు కేటాయించారు.

**ముఖ్యమైన తేదీలు:**

* నోటిఫికేషన్ విడుదల తేదీ: మే 6, 2024
* ఆన్లైన్ దరఖాస్తులు ప్రారంభం: మే 8, 2024
* తరగతుల ప్రారంభం: 2024 జులైలో.

## శిల్పకళలో డిప్లొమా, సర్టిఫికెట్ కోర్సులు

టీటీడీ అధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీవెంకటేశ్వర సాంప్రదాయ అలయ శిల్ప కళాశాల శిల్పకళ మీద అసక్తి ఉన్న విద్యార్థుల నుంచి ప్రవేశాలకు దరఖాస్తుల అహ్వానిస్తోంది.

* 2024-25 విద్యాసంవత్సరానికి సాంప్రదాయ కలంకారి కళలలో డిప్లొమా, సర్టిఫికెట్ కోర్సుల్లో ప్రవేశాలకు విద్యార్థుల నుంచి అప్లికేషన్లు ఆహ్వానిస్తోంది.
* 10వ తరగతి పాసైన వాళ్లు ఈ కోర్సులకు అప్లయ్ చేసుకోవచ్చు.
* డిప్లొమా కోర్సు వ్యవధి నాలుగేళ్లు, సర్టిఫికేట్ కోర్సు రెండేళ్ల వ్యవధిగా నిర్ణయించారు.
* దరఖాస్తు ప్రక్రియ మే 1వ తేదీ నుంచి ప్రారంభమైంది. జూన్ 17వ తేదీ వరకు కాలేజీలో అప్లికేషన్లు అందుబాటులో ఉంటాయి.
* పూరించిన దరఖాస్తులను జూన్ 17వ తేదీ సాయంత్రంలోపు కళాశాలలో సమర్పించాలి.
* కోర్సులకు సంబంధించిన పూర్తి వివరాల కోసం https://www.tirumala.org/SVISTA.aspx వెబ్సైట్ లేదా కాలేజీ అఫీస్ నంబర్లు 0877-2264637, 9866997290 సంప్రదించాలి.

సూర్య

ఆదివారం | 26 మే 2024

# కౌంటింగ్ ప్రక్రియ సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలి

**– జిల్లా ఎన్నికల అధికారి జి.సృజన**



సమావేశంలో జిల్లా కలెక్టర్ జి.సృజన

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** జూన్ 4వతేదీ రాయలసీమ యూనివర్సిటీలో కౌంటింగ్ నిర్వహించనున్న సందర్భంగా బందోబస్తు కోసం రూపొందించుకున్న ప్రణాళికలను పక్కాగా అమలు చేయడంతోపాటు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి జి.సృజన పోలీసు అధికారులను ఆదేశించారు. శనివారం నగరంలోని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా భద్రతా ప్రణాళిక అమలుపై పోలీసు, సంబంధిత జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ జి.సృజన, జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో పోలింగ్ చాలా ప్రశాంతంగా జరిగిందని, ఇప్పటి వరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదన్నారు. నిరంతరం శాంతిభద్రతకు కోసం శ్రమించిన జిల్లా ఎస్పీకి, పోలీసు అధికారులు, సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. అదే విధంగా కౌంటింగ్ వరకు విధులు మరింత బాధ్యతతో నిర్వర్తించి జిల్లాలో కౌంటింగ్ ప్రక్రియ సాఫీగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కర్నూలు జిల్లా చుట్టుపక్కల సున్నితమైన ప్రాంతాలు ఉన్నాయని, బందోబస్తు కోసం ఏ విధంగా అయితే ప్రణాళికలు రూపొందించుకున్నారో వాటిని పక్కాగా అమలు చేయడంతోపాటు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. కౌంటింగ్ విధులకు కేటాయించిన సిబ్బంది వివరాలు, ఫోటోలను పోలీసు అధికారులకు ఇవ్వాలని సంబంధిత రిటర్నింగ్ అధికారులను ఆదేశించడం జరిగిందని, సంబంధిత కౌటింగ్ సిబ్బంది ఫోటోలను చూసి పోలీసు సిబ్బంది వారిని గుర్తు పట్టడానికి సులువుగా ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. మండల హెడ్‌క్వార్టర్స్‌లో ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని, కౌంటింగ్ విధులకు సిబ్బందిని కేటాయించిన అనంతరం మిగిలిపోయిన వారిని ప్రతి మండల హెడ్ క్వార్టర్స్‌లో ఉండే విధంగా ప్రొసీడింగ్స్ తయారు చేయాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ మాట్లాడుతూ వర్గ, వైరం, రాజకీయ ఆధిపత్యం, పోలింగ్ రోజున జరిగిన సంఘటనలు మొదలైన వాటిని ఆధారంగా కర్నూలు జిల్లా పోలీసు యంత్రాం జిల్లాలో మొత్తం 188సున్నితమైన గ్రామాలను గుర్తించారని, కౌంటింగ్ రోజున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఉండేందుకు సున్నితమైన గ్రామాల్లో స్టాటిక్ పోలీసు పికెట్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. జంక్షన్ డైవర్షన్ పాయింట్, కట్ ఆఫ్ పాయింట్, ట్రాఫిక్ డైవర్షన్, ప్రి కౌంటింగ్, కౌంటింగ్, పోస్ట్ కౌంటింగ్ రోజున చేస్తున్న భద్రత ఏర్పాట్ల గురించి కలెక్టర్‌కి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎస్పీ వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగరాజు, అదనపు ఎస్పీ నాగబాబు, జిల్లా అధికారులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ఓట్ల లెక్కింపులో నిబంధనలు పాటించండి

**– ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు**



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్:** జూన్ 4వతేదీన జరిగే సార్వత్రిక ఓట్ల లెక్కింపు ప్రక్రియలో ఎన్నికల కమిషన్ నిబంధనల ను ఖచ్చితంగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో ఈవీఎంలు ఈటీపీబీఎంఎస్, పోస్టల్ బ్యాలెట్ల ఓట్ల లెక్కింపుపై సంబంధిత అధికారుల శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె.శ్రీనివాసులు, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డీఆర్‌ఓ ఏ.పద్మ, అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సార్వత్రిక ఓట్ల లెక్కింపు ప్రక్రియ జూన్ 4వతేదీన ఉదయం 8గంటలకు ప్రారంభమవుతుందని ముందుగా పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు మొదలవుతుందని అనంతరం 8.30గంటలకు ఈవీఎం ఓట్ల లెక్కింపును ప్రారంభించాలన్నారు. కౌంటింగ్ సిబ్బంది అందరు ఉదయం 6గంటలకే లెక్కింపు కేంద్రాల వద్దకు చేరుకొని అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని సూచించారు. ఓట్ల లెక్కింపులో కౌంటింగ్ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని ఎన్నికల కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా నిబంధనలు ఖచ్చితంగా పాటిస్తూ లెక్కింపు ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఎక్కడా సొంత నిర్ణయాలు తీసుకోకూడదని స్పష్టం చేశారు. ఎక్కడా ఎలాంటి చిన్న పొరపాట్లకు తావివ్వకుండా లెక్కింపు ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. ఓట్లను లెక్కించడానికి ఒక కేంద్రం ఆ నియోజకవర్గంలో పార్లమెంట్‌కు పోలైన ఓట్ల లెక్కింపు కోసం ప్రత్యేక టేబుళ్లను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

# శ్రీమఠంలో తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు కే. అన్నామలై



కే. అన్నామలైని సన్మానిస్తున్న పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు

**మంత్రాలయం మేజరు న్యూస్:** భారతీయ జనతా పార్టీ నాయకుడు కే.అన్నామలై శనివారం మంత్రాలయం కు వచ్చారు. శ్రీమఠంలో ఆయన శ్రీరాఘవేంద్రస్వామి బృందావనాన్ని దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం శ్రీమఠంలో ఉన్న అందరు పూర్వపు పీఠాధిపతుల బృందావనాలను దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం ఆయన శ్రీమఠం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులను దర్శించు కొన్నారు. ఈసంద ర్భంగా పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు శ్రీమఠం సాంప్రదాయాల మేర కు తమిళనాడు బీజేపీ అధ్యక్షు డు కే. అన్నామలైని ఫలమంత్రాక్షితలు ఇచ్చి పరిమళ ప్రసాదం ఇచ్చి ఆశీర్వదించారు. కార్యక్రమంలో శ్రీమఠం మేనేజరు శ్రీనివాసరావు, పీఆర్వో నరసింహమూర్తి పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి వైద్యం కరువు

**– దాతల కోసం ఎదురు చూపులు**



ఆర్థిక సహాయం కోసం ఎదురు చూస్తున్న తల్లిదండ్రులు

**ఆస్పరి, మేజర్ న్యూస్ :** ఆస్పరి మండల కేంద్రమైన హలిగేర గ్రామానికి చెందిన బోయ మల్లికార్జున వ్యవసాయ కూలీ పనులు చేస్తూ, జీవిస్తుండేవాడు. ఆరోగ్య సమస్యలతో ఆయనకు ఒక కిడ్నీ తీసేయగా, అందుకు ఖర్చు రూ.5లక్షలైంది. మరో కిడ్నీ కూడ సమస్య ఉందని డాక్టర్లు చెప్పడంతో ఖర్చు పెట్టేంత స్తోమత లేక దాతల కోసం ఎదురు చూస్తున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన తనకు ఇద్దరు పిల్లలు ఉన్నారని, దయ చేసి ఎవరైనా దాతలుంటే ఆర్థిక సహాయం చేయాలని వేడుకుంటున్నారు. చికిత్స కోసం రూ.5 లక్షలవుతుందని, ఈ ఆర్థిక సహాయాన్ని 9391303960, 9347284927 సెల్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## ఎన్నికల కౌంటింగ్ అధికారులుగా నలుగురు ఐపీఎస్‌లు

**కర్నూల్ క్రైమ్ మేజర్ న్యూస్ :** జులై 4వ తారీఖున జరుగుతున్న ఎన్నికల కౌంటింగ్‌కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఉండేందుకు రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఉమ్మడి కర్నూలు జిల్లాకు నలుగురు ఐపీఎస్ అధికారులను శనివారం నియమించారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఎన్నికల కౌంటింగ్ కు రాష్ట్ర డిజిపి 58 మంది ఐపీఎస్‌లను నియమించారు. అందులో భాగంగా కర్నూలు జిల్లాకు సిఐడి డీఎస్పీ సాయి ప్రసాద్ ను నంద్యాల జిల్లాకు అడిషనల్ ఎస్పీ ఏసీబీ లో పనిచేస్తున్న దేవిప్రసాద్ సిఐడి లో పనిచేస్తున్న డీఎస్పీ కే టి టి వి రమణారావును సిఐడి లో పని చేస్తున్న డీఎస్పీ షేక్ అబ్దుల్ కరీం నియమించడం జరిగింది. వీరు వెంటనే తమ విధుల్లో హాజరుకావాలని ఆదేశాలు జారీ చేశారు.

# పార్టీల గెలుపుపై లక్షల్లో బెట్టింగ్

- కాయ్‌రాజా కాయ్..
- మా పార్టీదే గెలుపు..లేదు మాపార్టీదే గెలుపు..?
- రాష్ట్రంలో కూటమిదే గెలుపు
- ఇక్కడ వైకాపాదే గెలుపు అంటూ బెట్టింగ్..
- ఎనిమిదిరోజుల్లో నాయకుల భవిష్యత్తుకు తెర

**కోసిగి మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ఈనెల 13వ తేదీన జరిగిన ఎన్నికల్లో మాపార్టీదే గెలుపు, లేదు మాపార్టీదే గెలుపు అంటూ అటు తెలుగుదేశం, ఇటు వైకాపా పార్టీలోని నాయకులు, కార్యకర్తల్లో జోరుగా బెట్టింగ్ కొనసాగుతుంది. మంత్రాలయం నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీకి చెందిన కొంతమంది రాష్ట్రంలో కూటమి విజయం సాధిస్తుందని.. లేదు వైకాపా పార్టీ విజయం సాధిస్తుందంటూ లక్షల్లో బెట్టింగ్‌లు పొలాలుతో బెట్టింగ్‌తో జోరు కొనసాగుతుంది. ఈ బెట్టింగ్‌జోరుకు తెరపడాలంటే వచ్చేనెల 4వ తేదీన నాయకుల భవిష్యత్తుకు తెరపడుతుంది. రాష్ట్రంలో 175స్థానాలలో తెలుగుదేశం పార్టీ, వైకాపా పార్టీ అభ్యర్థులు పోటీచేయడం జరిగింది. కోస్తాంధ్రవైపు 121స్థానాలు, రాయలసీమవైపు 54స్థానాలు అసెంబ్లీ సీట్లు కేటాయించడం జరిగింది. ఎక్కువగా కోస్తాంధ్రవైపు 121సీట్లు ఉండడంతో కోస్తాంధ్ర తెలుగుదేశంపార్టీకి మొగ్గు చూపిందని అక్కడ ఓటర్లుకూడా తెలుగుదేశం పార్టీకే జైకొట్టారని నమ్మకంతో మంత్రాలయం నియోజకవర్గంలో కూటమిదే విజయం అంటూ ధీమా వ్యక్తం



తెలుగుదేశంపార్టీ జెండా



వైకాపా పార్టీ జెండా

చేస్తున్నారు. ముఖ్యంగా కోస్తాంధ్రలో చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌కు సంబంధించిన కులస్తులు శాతం కూడా ఎక్కువగా ఉండడంతో ఆ పార్టీకే మొక్కు చూపినట్లు నాయకులు కార్యకర్తలు గట్టి నమ్మకంతో ఉన్నట్లు చర్చించుకుంటున్నారు. అయితే మంత్రాలయం నియోకవర్గంలో వైకాపా పార్టీ అభ్యర్థిదే గెలుపు ఉంటుందని, రాష్ట్రంలో మాత్రం కూటమిదే విజయం ఉంటుందని గుసగుసలాడుతున్నారు. అయితే వైకాపా పార్టీ పరిపాలనలో ఎన్నో సంక్షేమ పథకాలు పేదప్రజలకు అందించడం జరిగింది. ఆ పథకాలలో ఎలాంటి అవినీతి అక్రమాలు లేకుండా నేరుగా పేదల అకౌంట్‌లలోకి డబ్బులు జమ కావడంతో ప్రతిపేదవాడికి సంక్షేమ పథకాలు అందాయి. సంక్షేమ పథకాల్లో మహిళల అకౌంట్లలోకే వైకాపా ప్రభుత్వం జమచేయడం జరిగింది. అమ్మఒడి, వైయస్ఆర్ చేయూత, వైయస్ఆర్ సున్నావడ్డీ, పెళ్ళి కానుకలు వంటి పథకాలు నేరుగా మహిళల అకౌంట్‌లలోకి వెళ్ళిపోయాయి. దీనితో రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఎక్కువగా ఓటింగ్‌శాతంలో పాల్గొనడంతో వైకాపా పార్టీదే విజయం ఉండవచ్చని చర్చించుకుంటున్నారు. అలాగే రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, రైతుభరోసా వంటి పథకాలు కూడా కలిసివచ్చే అకాశం ఉంది. కొంతమంది మేధావులు తెలుగుదేశంపార్టీ మేనుఫెస్టోకి, వైకాపా పార్టీ మేనుఫెస్టోకి తేడా ఉండడంతో 5సంవత్సరాల్లో మాట తప్పకుండా జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అందించారన్న నమ్మకం కూడా ప్రజల్లో గట్టిగా వినిపిస్తుంది. వీటిలో మంత్రాలయం నియోజకవర్గంలో మాత్రం మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బాలనాగరెడ్డివైపే ఓటర్లు మొగ్గు చూపుతున్నట్లు కొత్తగా వచ్చిన రాఘవేంద్రరెడ్డివైపు ప్రజలు మొగ్గుచూపారా..లేదా అన్నవిషయం రహస్యంగానే కనిపిస్తుంది. అయితే అటు తెలుగుదేశం ఇటు వైకాపా పార్టీ నాయకుల్లోను, కార్యకర్తలోను రాష్ట్రంలో కూటమిదే గెలుపు, ఇక్కడ వైకాపా అభ్యర్థిదే గెలుపు ఉండొచ్చని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఏదిఏమైనప్పటికి ఇంకా ఎనిమిదిరోజుల్లో నాయకుల భవిష్యత్తు, పార్టీల భవిష్యత్తుకోసం వేచిచూడాల్సిందే..